All samples are precipitating in alcohol test to some extent which shows slight

mineral inbalance in milk. This may be due to the food provided to the animal or due to late lactation.

This project was taken up by the Chemistry Department under the guidance of Sri K V A Rama Sastry in the year 1999 - 2000 and it has grown in the following manner.

In the year 1999 - 2000, we took 16 pure milk samples (cow and buffallo) and analysed them.

In the year 2000 - 2001, we took 31 milk samples from different places in Vijayawada and analysed them, both content wise and in terms of detective adultrants and preservatives.

In 2001 -2002, we made it more systematic. We collected most of the popular milk samples marketed from different agencies and analysed them. We also tested them for the presence of adultrants and preservatives.

This year (2002 - 2003), we went a few steps ahead in our work to show the students how research is done in any field. We selected 10 popular milk samples sold by 10 different agencies in Vijayawada town. We performed 22 tests on each milk sample.

We tested each sample for six terms on six different days, and analysed the results.

Earlier the Chemistry Department has done a few projects like water analysis , ghee analysis, compound, etc., but the speciality of the project is testing a sample for many times and analysing the results which has enabled both teacher and students to speak anthoritatively on our finding. We hope our analyses help the public of Vijayawada.

## *Non-resistance*

To take one blow, and turn the other cheek;
It is not written what a man shall do
If the rude caitiff smite the other too !

**– Oliver Wendell Holmes**

# National Service Scheme : 2002 - 2003
# A report

**Ch Sri Rama Chandra Murthy**
Programme officer

### *1. Orientation programme*

This programme was conducted on 2 July 2002. Mr Praveen Prakash, Commissioner, Municipal Corporation of Vijayawada, was the chief guest. Dr B Vijaya Sarathi, an MCV official, explained the ground water system. Mr C V Krishna Sai, District Medical Officer, Krishna, also attended the programme and addressed the students about health and hygiene.

### *2. Celebrations*

Our college observed the 100th death anniversary of Swamy Vivekananda on 4 July 2002. Mr Rama Krishna, Co-ordinator of Nehru Yuva Kendra, was the Chief Guest.

### *3. Mega health camp*

We participated in a Mega Health Camp conducted by the Lions Club of Vijayawada at Asha Hospital, Gollapudi, on 11 August 2002. Multi Specialists came, examined the patients and distributed medicines free of cost. 600 patients availed themselves of the facility.

### *4. Traffic control*

Our students were divided into 3 batches containing of 25 in each batch. They controlled the traffic at Benz Circle from August '02 to December '02 every evening.

### *5. Multi-household survey*

150 of the NSS volunteers conducted this survey for 8 days, according to the instructions of Sub-collector, Vijayawada. The students were split into 5 batches and they collected information about income status, religion, caste, educational status, health conditions at Municipal Wards No. 42, 45 and 46 of Vijayawada city. This information is useful to the Government to distribute multipurpose household cards to the public. The survey was guided by Dr Ch Sri Rama Chandra Murthy, NSS Programme Officer, and Mr B Syam Sundar, Lecturer in Commerce. Mr M Mariadas, Lecturer in Maths, and other colleagues provided help and support.

### *6. Aids awareness*

College Aids Awareness Programme (CAAP) was conducted on 19 November 2002 in

our college. Dr Sai Kishore, MBBS, spoke about Aids, symptoms and controlling methods. We conducted competitions for the students like quiz, essay - writing, elocution, spot painting, cordoning, slogan writing and skits. Prof Z Vishnuvardhan, Co-ordinator, NSS, of Nagarjuna University was the chief guest, and Mr Vivekananda, District Programme officer, NSS, also attended the programme and distributed prizes to the winners. Inil Kumar (NC - 58) got the II prize in essay writing at the district level.

A rally was conducted by the NSS Co-ordinator, Nagarjuna University, on World Aids Day in the PWD Grounds on 01 December. Hon'ble Minister Mr Vadde Sobhanadriswara Rao inaugurated the rally. 150 of our NSS volunteers took part in the rally.

### *7. Quiz*

Quiz competitions for IX and X class Telugu Medium students of the Vijayawada city schools were conducted in our college on 22 November with the assistance of the Zoology Department.

### *8. Clean and green*

Plantation work was carried out on our campus on 17 August. 100 volunteers attended the programme.

On 9th September, 90 NSS volunteers participated in the Clean and Green programme on Nagarjuna University campus. They cleaned the campus and burnt the garbage and planted new saplings.

### *9. Pulse polio immunization*

94 of our NSS volunteers participated in pulse polio immunization programme in the city. We covered Gunadala, Patamata and Labbipeta areas, allotted by the MCV.

### *10. Blood donation*

Our volunteers donated blood to needy persons at different hospitals and saved their valuable lives.

We conducted a Blood Donation Camp on 4 February. Rotary and Red Cross Society officials came to our college campus and collected blood from 72 of our NSS volunteers. This blood will be distributed to poor and needy patients whenever necessary.

## *Real friends*

Only your real friends will tell you when your face is dirty.

**- Sicilian Proverb**

# Out - going Students : Intermediate



RM



RMC



RMY

# Out - going Students : Intermediate



RCP



RH



RA

# Out - going Students : Degree



DEH, DEM, DET and DGH



DO

# Out - going Students : Degree



DCP



DP

# Out - going Students : Degree



DEP



DML



DBM

# Out - going Students : Degree



DMC



DB



DZ

## Out - going Students : PG



MBA



MCA



Electronics



Non - Teaching Staff



Department of Examinations: Fr Rex Angelo, Controller of Examinations, Sri G Murali Krishna, Asst Controller, and the other Staff



Co - Workers

తెలుగు విభాగానికి స్వాగతం



మా తెలుగు తల్లికి మల్లెపూదండ

## విషయ సూచిక

### కవితా సౌరభం


| | | | | |
|---|---|---|---|---|
| 1. | క్షణమొక వరం | యస్. మార్క్ సునీల్ రాజు | NSC 07 | 101 |
| 2. | కాశ్మీరమా | కె. సురేష్ బాబు | NEM 11 | 101 |
| 3. | కాలేజ్ - కాలేజ్ | కె. శ్రీనివాస్ | AGH 17 | 102 |
| 4. | పసిడిపలుకులు | యం. మధుసూధన రెడ్డి | RM 20 | 102 |
| 5. | ప్రేమ జపం | జి. కిరణ్ బాబు | DC 06 | 102 |
| 6. | విజ్ఞాన వీచిక లయోల కళాశాల | ఎ. ప్రసన్నకుమార్ రెడ్డి | NB 23 | 103 |
| 7. | స్నేహం | జి. మోజెస్ చౌదరి | TCH 12 | 103 |
| 8. | కనరాని కల్పన | కొండపల్లి సాయి కుమార్ | AET 13 | 104 |
| 9. | మౌనగీతం | యం. సుధాకర్ | AML 02 | 104 |
| 10. | "సీ (నీ) మాలోకం" | ఎ. నాగేశ్వరరావు | DET 11 | 105 |
| 11. | అమ్మ ఆక్రందన | బ్రదర్ కృప | TA 12 | 106 |
| 12. | చూసుకో నన్ను పదిలంగా... | యం. సుధాకర్ | AML 02 | 107 |
| 13. | నిర్మల మాత | పి. ప్రకాశరావు | TB 84 | 107 |
| 14. | ఎవరికి తెలుసు | పి. లక్ష్మీ ప్రవీణ్ | DC 28 | 107 |
| 15. | ఎడబాటు | ఆర్. భరద్వాజ | RA 17 | 108 |
| 16. | అమ్మ | గోక అనీల్ కుమార్ | RCP 17 | 108 |
| 17. | కవిత్వం వ్రాయను....! | యం. స్వామినాథమ్ | DB 39 | 109 |
| 18. | 'పతి' పదాలు | సుంకర కోటేశ్వరరావు | NO 55 | 109 |
| 19. | స్నేహం | పి. రవి యస్.జె. | AGH 20 | 110 |
| 20. | చింతించకు | జె. కోటిరెడ్డి | TM 22 | 110 |
| 21. | లక్ష్మీ కటాక్షం | టి. రవి కిరణ్ | NET 4 | 110 |
| 22. | విజయం | బర్రె జగన్ మోహన్ రావు | D2-01 | 111 |
| 23. | అమ్మ | కె. దేవేంద్రరావు | NO 72 | 111 |
| 24. | వెన్నెలకై ఆరాటం | డి. రాజు (చందు) | DET 17 | 112 |
| 25. | దేవుడు | జి. రాజ్ కుమార్ | NGH 01 | 112 |
| 26 | లొయోలా | అవిన్స్ | NP 34 | 113 |
| 27. | అవయవాల సరదా | టి. అరుణ్ కుమార్ | NC 48 | 113 |
| 28. | స్నేహ బంధం | వి. హరీష్ రాహుల్ | TH 17 | 114 |
| 29. | ఎదురు చూపు | అల్ఫోన్స్ లిగోరి | | 114 |
| 30. | సఖి | సి. హెచ్ పవన్ కుమార్ | NO 65 | 115 |
| 31. | గురితప్పుతున్న లక్ష్యం? (నక్సలిజం) | జి. అనిల్ కుమార్ | RCP 17 | 115 |
| 32. | జై - జవాన్ | జి. రాజేష్ | NEM 13 | 116 |
| 33. | అమ్మ | దర్శి రాజేశ్వరరావు | DC 50 | 117 |
| 34. | కీర్తి కోసం | బి. నాగేశ్వరరావు | NC 6 | 117 |
| 35. | నిజం | పి.వి. సుబ్బారావు | RA 19 | 117 |
| 36. | కాలేజ్ లైఫ్ | ఆర్ భరద్వాజ | RA 17 | 118 |
| 37. | స్ఫూర్తి | బి. శివపార్వతి | MBA 37 | 118 |
| 38. | ఆలోచించు | జి. రాజ్ కుమార్ | NGH 01 | 119 |
| 39. | భారతీయుడా | యం. ఆనంద్ కుమార్ | NEH 13 | 119 |
| 40. | కలము | కొమ్మనబోయిన వెంకట్రావు | AET 17 | 120 |
| 41. | "కార్మ" కబుర్లు | హని | MBN 37 | 120 |
| 42. | ఎదురీత | ఎస్ అంతోని | AB 33 | 120 |

| | | | |
|---|---|---|---|
| 43. నేను గెలుస్తాను | కొండపల్లి సాయికుమార్ | AET 13 | 121 |
| 44. పేదరికం | కె. వెంకటేశ్వర్లు | NC 23 | 121 |
| 45. కలకాలం జీవించు | పి. జాన్ ప్రమోద్ | NGH 6 | 122 |
| 46. వెనుదిరిగి చూడు | బి. జగన్ మోహన్ | D2-01 | 122 |
| 47. మధుర స్వప్నం | సి.హెచ్. హనుమంతరావు | MBN 37 | 123 |
| 48. నిజాలు | కె. వెంకటేశ్వర్లు | NC 23 | 123 |
| 49. దృ (ది) ష్టి | వి. అనంతరామయ్య చౌదరి | AC 57 | 124 |
| 50. స్నేహ వియోగం | సి.హెచ్. శివనాగేశ్వరరావు | NML 18 | 124 |
| 51. జోహార్ జోహార్ జోహార్ | తుమ్మల శ్రీకుమార్ | | 125 |
| 52. 'మల్లి' కల | డి. సుమన్ | AEH 11 | 126 |
| 53. పరీక్ష క్రికెట్ | డి. విజయ్ కుమార్ | MMA 14 | 126 |
| 54. A to Z నిరుద్యోగి | యం. గీతాంజలి | MCA I | 127 |


## వ్యాస విపంచి


| | | | |
|---|---|---|---|
| 55. గురు వందనం | డాక్టర్ వెన్నా వల్లభరావు | | 128 |
| 56. "దేశం కోసం" | సయ్యద్ హబీబుల్లా | MMA 08 | 130 |
| 57. మూడవ సహస్రాబ్దిలో నా పాత్ర | యన్. రమేష్ | DET 09 | 130 |
| 58. "ప్రేమంటే" | టి. రత్తయ్య బాబు | DEH 06 | 131 |
| 59. ఎయిడ్స్ వ్యాధికి అంతం ఎన్నడు? | కె. లోకేష్ | NC 11 | 132 |
| 60. నేటి యువతపై సినిమా ప్రభావం | సూర్య కిరణ్ | NZ 08 | 133 |
| 61. అణగారిపోతున్న బాల్యం | కె. సురేష్ బాబు | NEM 11 | 134 |
| 62. కారకులెవరు ??? | ఆర్. ప్రదీప్ | NEH 16 | 135 |
| 63. అమ్మాయిలూ ! జాగ్రత్త | స్టాలిన్ యస్. | AGH 16 | 136 |
| 64. ప్రాచీనాంధ్ర కవయిత్రుల..... | డాక్టర్ గుమ్మా సాంబశివరావు | | 137 |
| 65. జాషువా ఖండకావ్యాలు - పరిశీలన | డాక్టర్ చల్లా శ్రీరామ చంద్రమూర్తి | | 139 |
| 66. దేవుల పల్లివారి... | నారాయణమ్ సురేష్ బాబు | | 143 |
| 67. అందం | టి. అరుణ కుమార్ | NC 48 | 145 |


## కథావీచిక


| | | | |
|---|---|---|---|
| 68. చంద్రహాసం | కె హనుమంతరావు | | 146 |
| 69. గురుదేవోభవ | కె. రమేష్ | DRT 8 | 147 |
| 70. పరివర్తన | ఎ. ప్రసన్న కుమార్ రెడ్డి | NB 23 | 148 |


## కలగూర గంప


| | | | |
|---|---|---|---|
| 71. చిరునవ్వు | బి. మోజెస్ | | 149 |
| 72. సినీగోల | పి. అంకమ్మరావు | NP 46 | 149 |
| 73. నవ్వుకుందాం !! | జి. రాజేష్ | NEM 13 | 150 |
| 74. నవ్వుల పువ్వులు | యస్ రాంబాబు | DEH 17 | 151 |
| 75. నవ్వండి ! | కె. త్రినాథ్ కుమార్ | NO 80 | 151 |
| 76. ప్రశ్నలు-జవాబులు | టి. శ్రీనివాసరావు | AML 50 | 152 |
| 77. కొంటె ప్రశ్న-చిలిపి సమాధానం | టి. గోపీచంద్ | NP 53 | 153 |
| 78. చిట్కాలు | కె. సురేష్ కుమార్ | DRH 04 | 154 |
| 79. నవ్వండి..... ప్లీజ్ ...... | సారథి కన్నెగంటి | | 154 |
| 80. నవ్వండి | యస్.కె. బషీర్ | NO 66 | 157 |
| 81. నవ్వాలోయ్... | వి. అనంత రామయ్య చౌదరి | AC 57 | 157 |
| 82. తియ్యదనం | వి. అనంత రామయ్య చౌదరి | AC 57 | 157 |

# ఆదర్శం



దేశాభివృద్ధికి యువత నడుం బిగించాలి. యువతీ యువకుల ఆలోచనల్లో వాస్తవికత ప్రతిబింబించాలి. వయసు తెచ్చిన పరువాల వంపు సొంపుల బిగువులతో ప్రేమ జపాలుచేస్తూ కాలయాపనకే పరిమితం కాకూడదు. మేథోమథనం ద్వారా దేశాభివృద్ధికి దోహదపడే ఆలోచనలకు సాకారం ఇవ్వాలి. యువత ఊహాలోకాల్లో విహరిస్తూ రోజులతరబడి ప్రొద్దు బుచ్చితే దేశ ప్రగతి కుంటుపడేందుకు అవకాశం ఇచ్చినట్టే. పనికిమాలిన చేష్టలతో కాలయాపనకు ఒడిగట్టడం సబబుకాదు గట్టి పట్టుదలతో మంచిపని సంకల్పిస్తే సకాలంలో ప్రతీదీ పూర్తి కావచ్చు. కావలసిందల్లా కార్య సాధకత్వం. ఎంతటి అసాధ్యాన్నయినా సుసాధ్యం చెయ్యడానికి దీక్షాదక్షతలు తప్పనిసరి. కులబలం, ధనబలం, అంగబలం, అధికారబలం వంటివి ఏవీ దీనికి పునాదులు కావు. పట్టుదలతో తమ ఆలోచనల్ని సాధించి ఉన్నతశిఖరాలను అధిరోహించిన మహానుభావులు మనదేశ చరిత్రలో కోకొల్లలు. చంద్రగుప్తుడు, ఛత్రపతి శివాజీ, మహారాణా ప్రతాప్ సింగ్, ఝాన్సీ లక్ష్మీబాయ్, రుద్రమదేవీ వంటివారు సమర్థులైన పాలకులయ్యారు.

రామకృష్ణ పరమహంస, సమర్థరామదాసు, వివేకానందుడు మొదలైనవారు వ్యక్తి సంస్కార వాదాన్ని బోధించారు. రవీంద్రనాథ్ ఠాగూర్, బంకిం చంద్ర చటర్జీ వంటి ఎందరో కవులు ప్రజల్లో దేశభక్తిని ప్రోదిచేసారు. మహాత్మాగాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లబ్‌భాయ్ పటేల్, వీర సావర్కర్, టంగుటూరి ప్రకాశం వంటివారు జాతీయోద్యమంలో తమ నాయకత్వం ద్వారా చెప్పుకోదగ్గ ప్రభావాన్ని చూపారు. సోదరి నివేదిత, మదర్ థెరిస్సా వంటివారు ఆధ్యాత్మిక, సమాజసేవ రంగాల్లో ప్రత్యేక స్థానం పొందారు. అంబేద్కర్ సామాజిక న్యాయం కోసం శ్రమించారు.

విత్తనం చిన్నదైనా కాలగమనంలో మహావృక్షంగా మారగలదనడాన్ని ఎవరూ అడ్డు చెప్పరు. నేటి యువత రేపటి నాయకులై దేశ దిశానిర్దేశాన్ని శాసించేలా ఎదగాలని ఆశించడం అత్యాశ కాదు.

కాని కావల్సిందల్లా పట్టుదల, శ్రమించే లక్షణం. దీనివల్లే అంబేద్కర్ మహనీయుడయ్యాడు. ప్రస్తుత మన దేశాధ్యక్షుడైన అబ్దుల్ కాలం పైన పేర్కొన్న లక్షణాలన్నీ పుణికి పుచ్చుకున్న మానవతా వాది. కటిక పేద దశనుండి పట్టుదలతో శ్రమించి విద్యార్థిగా అంచెలంచెలుగా ఎదిగారు. ప్రపంచంలో మనదేశం గర్వపడే శాస్త్రవేత్తగా రాణించారు. మనదేశ, అణుశక్తిరంగంలో పితామహుడయ్యారు. రాష్ట్రపతి పదవిని చేపట్టారు.

పిచ్చాపాటికబుర్లతో చదువుపట్ల శ్రద్ధ చూపకుండా కాలం గడిపేస్తున్న యువత తీరు మారాలి. 'కలాం' గారి జీవితం ఇటువంటి వారికి స్ఫూర్తి కావాలి. పరిణితి చెందిన మంచి మనసుతో బాధ్యతలను గుర్తించి జీవిత గమనాన్ని రూపొందించుకోవాలి. దేశసేవలో యువత తరిస్తూ ఇతరులకు ఆదర్శం కావాలి.



**డాక్టర్ చల్లా శ్రీరామ చంద్రమూర్తి**

# కవితా సౌరభం

## క్షణమొక వరం

- ఎస్. మార్క్ సునీల్ రాజు, NSC 07



క్షణం క్షణం అనుక్షణం
అవుతుంది జీవరాశికి ఆయుః క్షీణం
ప్రతిక్షణం మనజీవిత గమనం
పయనించే దిశే ఆ గగనం
ప్రతి క్షణానికి ఒక జననం
అదే క్షణానికి మరొక మరణం
నడుమ సాగేదే మానవజీవన పయనం
ఇదే మానవజీవన విధానం
క్షణక్షణం మహారణం
అందుకు కారణం నేటి ధనం
ప్రతిక్షణం నిరీక్షణం
ఇదే మానవ లక్షణం
ఆశ నిరాశల సంగమమే జీవితం
ఇవిలేని ఈ జీవనం శూన్యం
ప్రతి ఒక్కరికి ఉండాలి ఏదో ఒక గమ్యం
అది సాధిస్తేనే మానవ జీవితం రమ్యం
క్షణాల సముదాయమే జీవితం
మనమే చేయగలం ఆ జీవితాన్ని స్వర్గం
తెలుసుకోవాలి అందరూ క్షణం వినియోగం
లేకుంటే తప్పదు క్షణం నుంచి వియోగం
క్షణం క్షణం కలిస్తే ఒక దినం
దినం దినం కలిపి ఒక యుగం
ఇదే మానవ జీవన కారణం
“క్షణం మనకు దేవుడిచ్చిన వరం

## కాశ్మీరమా......

- కె. సురేష్ బాబు, NEM 11



కాశ్మీర్ !
ఒకనాడు ఇది ఎన్నో అందాలకు నెలవు
కాని నేడు అది విద్రోహ శక్తుల కొలువు.
ఆనాడు అచటికి వెళ్ళాలంటే ఎంతో హుషార్
కాని నేడు ఆ పేరు తలిస్తేనే గుండె బేజార్
జరిగాయి దీనిపై ఎన్నో చర్చలు
కాని, అవి ఆర్పలేకపోయాయి ఇచటి కార్చిచ్చులు

ఓ నా కాశ్మీరమా !
నీకు ఈ బంధనాల నుండి విముక్తి ఎప్పుడు?
నీవు నీ పూర్వపు వైభవాన్ని పొందుటెప్పుడు?

ఓ పాలకులారా !
ఇకనైనా మేల్కొనండి
దేశ సౌభాగ్యాన్ని రక్షించండి.
తీవ్రవాదులారా !
ఆయుధాలు వదలండి
ప్రేమానురాగాలు చూపండి.



# కాలేజ్ - కాలేజ్

- కె. శ్రీనివాస్, AGH 17.



రేపటి రాజకీయానికి ఇది గ్యారేజ్
ఇష్టం లేని లెక్చర్లంటే బోరేజ్
అటెండెన్స్ కోసం తప్పదు (బ్రో) కరేజ్
ఇక్కడే మొదలవుతుంది చికుబుకు రైలే .....
ఆడ పిల్లల్ని కామెంట్ చేసే టీనేజ్
ప్రేయసితో విహరించే బ్యారేజ్
అనాలోచితంగా ముందడుగు లేస్తే చాలేంజ్
కానీ వణికిస్తోంది........
పెరుగుతున్న కాంపిటీటివ్ ఓల్టేజ్
లేకుంటే తప్పదు మనకే లాసేజ్

# పసిడి పలుకులు



- యం. మధుసూదన రెడ్డి, RM 20

పాలవెన్నెల పసిడి మనసుకు
పల్లవి రాగం నే పాడనా
నవ్వుల పువ్వుల చిన్నారి వయసుకు
జోల పాట నే పాడనా
ఊహాకందని మనసుకు జ్ఞాన బోధ నే చేయనా
పాపమెరుగని ఆ వయసుకు పాపపు లోకాన్ని తెలుపనా
తల్లి ఒడిలోనే పిల్లవానికి సన్నిధి
తల్లి ఆలనే చిన్నారికి పెన్నిధి

# ప్రేమ జపం

- జి. కిరణ్ బాబు, DC 06

వెన్నెలల్లె వచ్చి, కన్నుల్లోన గుచ్చి
గుండెల్లోకి దూరి, ఊహల్లోకి చేరి
శ్వాసలాగా మారి, ఊసులెన్నో ఆడి
మెరిసేటి నీ మదిని ఇంకాస్త మురిపించి
కలలెన్నో కలిగించి, నిజమని తలపించి
జతపంచి, ఒడినుంచి, అనురాగం శృతిచేసి
నేనంటూ నీకున్నా పదమంటూ నడిపించి
ఆశల రెక్కలపైన, ముత్యపు చుక్కలపైన
ఎనిమిది దిక్కులలోన, ఆకాశ అంచులలోన
ఊరేగించి, ప్రేమే పంచి
ఆపైన నినువీడి పోతుంది భామ
కన్నీట కరిగించి పోతుంది భామ
నిన్నని - రేపని తుడిచేదే ప్రేమ



ఎప్పుడూ కోపంతో విరుచుకు పడేవాడు తననుతాను అనుక్షణం చంపుకుంటాడు

# విజ్ఞాన వీచిక లయోల కళాశాల

- ఎ. ప్రసన్న కుమార్ రెడ్డి, NB 23



సుందరమైన కళాశాల మన లయోల
సమధుర భావాలతో విలసిల్లే
అధ్యాపక బృందం
చక్కనైన వాతావరణంతో, దృఢమైన కట్టడాలతో
ఆంధ్రావనిలో శోభిల్లేదే మా లయోలా కళాశాల

విద్యలో ఆరితేరిన స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థ
అజ్ఞానమనే హృదయాల్లో విజ్ఞానమనే ఆలోచనల్ని నింపి
సుమధుర భావాలను వెలికి తీసే సంస్థ
దేశ నలుమూలల నుండి వచ్చి, చేరిన విద్యార్థుల్లో
దాగిన నైపుణ్యాన్ని వెలుగులోకి తెప్పించగల
సామర్థ్యం గల సంస్థ మన లయోల

అహ్లాదకరమైన వాతావరణంలో ప్రపంచ నలుమూలల నుండి
వలస వచ్చిన పక్షులకు సహితం ఆవాసమివ్వగల నేల సంగీత,
సాహిత్య, సంస్కార, సాంస్కృతిక క్రీడాది రంగాల్లో తీర్చిదిద్ది
విద్యార్థుల్లోని ప్రతిభా పాటవాలను వెలికితీయగల నైపుణ్యం
మా "విజయ"వాడ లయోల కళాశాల
తెలుగే గాక దేశ విదేశ భాషల్లో
అనితర సాధ్యమైన పాండిత్యం గల విజ్ఞానులతో నిండిన
గురువులకు ; క్రమశిక్షణగల విద్యార్థులతో
అలరారుతున్న మా లయోల కుటుంబంలో అందరం
సువర్ణ సింధువులం-సమతా బంధువులం.

# స్నేహం

- జి. మోజెస్ చౌదరి, TCH 12.



సకల జీవరాశుల వసియించు
పుడమియందు ఉద్భవించిన
మధురాతి మధురమైన
తియ్యని భావనయే స్నేహం

రెండు భావాల కలయికతో
హృదయమనే ఉద్యానవనంలో
పుష్పించిన సుకుమార
పుష్పంలా వికసించేది నేస్తం.

విస్తరణలో సూర్య కిరణాలను
మించినది స్నేహం
పరిపూర్ణతలో నిండు చంద్రుని కన్నా
నిండయినది నేస్తం.

కస్తూరి కర్పూరం వలె
గుబాళించేది స్నేహం
సుగంధ పరిమళాన్ని
వెదజల్లేది నేస్తం.

మలినం అంటని మనోహర
తీపి అనుభూతియే స్నేహం
మరపురాని తిరిగిరాని మన స్నేహం
నిలవాలి ప్రతీక్షణం.

వెండి, బంగారాల కన్నా జ్ఞాన సంపద ఎంతో మిన్న

# కనరాని కల్పన

- కొండపల్లి. సాయి కుమార్, ఎ.ఇ.టి. - 13



భరత ఖండంలో వెలసింది ఒక తార
హర్యాన కర్నాలలో జన్మించె ఈ తార
ఎదిగింది అసాధారణ రీతిగా
మన దేశ కీర్తి ప్రతిష్ఠల్ని పెంచేందుకు
అడుగిడింది విదేశాలలో ఈ తార

కాని, తనకు తెలియదు పాపం
గగన వీధిలో మృత్యువు తనకోసమేనని
మూడు నిండిన నలుబదిలో
నూరేండ్లు నిండగలవని,
జీవితం క్షణ భంగురమౌతుందని

కాని ఎవరికి తెలియదు పాపం
నింగిలో తారలా తళ్ళుక్కున మెరసి
మాయమై కనరాని లోకాలకు పోతుందని
ఆమె మన 'కల్పనాచావ్లా'

# మౌనగీతం

- యం. సుధాకర్, AML 02

ఎగసి వస్తాను అలనై స్నేహ సంద్రంలోనికి
అలజడిని నింపుకుని; ప్రశాంతతను దాచుకుని;

వచ్చిన నేను

సంద్రంలో ఊగిసలాడతాను; నింగితో ఊసులాడతాను ;
ఎగిరి వస్తాను పక్షినై స్నేహ కొమ్మపైకి
కోటిరాగాలు నింపుకుని ; స్వర ఝరిని దాచుకుని

వచ్చిన నేను

కొమ్మపై కూస్తాను; కోయిలమ్మనవుతాను
సాగివస్తాను మేఘాన్నై స్నేహాకాశంలోనికి
చినుకులను కూర్చుకుని; చిరుజల్లును నింపుకుని

వచ్చిన నేను

నింగిలో ఆడతాను చల్లగా తడుస్తాను.
మౌనంగా వస్తాను పూబాలనై ప్రకృతి ఒడిలోకి
కోటి ఆశలు దాచుకుని అనురాగం నింపుకుని

వచ్చిన నేను

ప్రకృతంతా తడుముతాను పరవశంతో పరిమళిస్తాను

అలాగే! నేస్తం!

నన్ను నేను మరచివస్తాను నీ స్నేహ లోగిలికి
మమతను నింపుకుని; కనుపాపలో నిన్ను దాచుకుని

వచ్చిన నేను

తెలుపుటకు భాషరాక మౌనంగా ఒదిగిపోతాను....
దూరంగా

# " సీ (నీ) మాలోకం"

- ఏ నాగేశ్వరరావు, DET 11



మానవునికి తెలిసింది ఒక్కటే - అదే ఊహాలోకం
బాహ్యంగా తెలియని మాయలోకం
సరదాలకి సంబరపడకు
మనసుని తొందరపెట్టకు !

దేశంలో రాక్షసత్వం
సమాజమొక బానిసత్వం
మనిషికి లేదు మానవత్వం
అందుకే లేదు స్వాతంత్ర్యం !

సినిమాలదే గ్రేటు
చూసే వారికే లోటు
లక్కొస్తే కాసు - లేకుంటే లాసు
గుర్రాలకి రన్నింగ్ రేసు - తిలకించడానికే కాసు !

ఆనందంగా చూస్తారు టెలివిజన్
అందులో ఉంటుంది తేలువిషం
మనిషికి ఉంది ఇంటిలిజన్స్
కాని! చేయకూడనిదే చేస్తుంది హ్యూమనిజం !

పాత సినిమాలపై ప్రజలకు లేజీ
క్రొత్త సినిమాలపై క్రేజీ
పెరుగుతుంది వాటిపై మోజు
పట్టిస్తుంది తలలకు బూజు !

సినిమాల్లో "చీరలు" రద్దు
శృంగారానికే ముద్దు
తారలకి "నో" హద్దు
కాని ! సమాజానికే వద్దు !

అర్థంలేని సినిమా పేర్లు
తీసిందే తీస్తారు పలుమార్లు
ఏమిటో ఈ తారుమార్లు - విధిలేని కష్టమర్లు చూస్తారు ఎన్నోసార్లు ....

తారలకు అందం కోసం పూస్తారు గంధం
ఎవరు ఎరగని బంధం - ప్రేక్షకులకదే ఆనందం

సినీ జీవితం నిజంకాబోదు
తళుకు తారల చమక్కుచూసి
మురిసిపోకు , మైమర్చిపోకు
అందుకే నీ జీవితం సరిదిద్దుకో !

# అమ్మ ఆక్రందన

- బ్రదర్ కృప TA 12.



నేను తెలుగుకి దారి చూపిన వెలుగుని
నన్నయ్య చేత నాటబడి
తిక్కన కలముపై మొలకెత్తి
ఎఱ్ఱాప్రగడ ఎదపై - ఆటలాడి
దేవరాయల గుడిలో
దేదీప్యమానంగా.... వెలుగొంది
"అన్నమయ్య" చేతిలో
ఆధునికతను ఆపాదించుకొని
అలుపెరుగని బాటసారిలా ...... పయనిస్తూ
"విశ్వనాథుని వేయిపడగల" నీడలో సేదతీరి
"చలం" అందించిన
శృంగార పానీయాన్ని సేవిస్తూ
కృష్ణశాస్త్రి"కృష్ణపక్షంలో" రౌతునై
అక్షర అశ్వంపై దౌడు తీస్తూ
డా. సి. నా.రె 'విశ్వంభర' లో విజేతనైన నన్ను
ఆంగ్లేయుని "ఎంగిలీషు" బాకుతో
అమాంతంగా హృదయాన్ని చీల్చావు
బాధను భరిస్తూ..... నెత్తుటి ధారలను
నిలువరించే నీడకోసం నిరీక్షిస్తూ
కొన ఊపిరితో..... కూలబోతున్నాను.
"ఎంగిలీషుని" చేరేందుకు
రక్తసిక్తమైన హృదయంపై మెండిపాదాన్ని మోపుతున్నాను.
చరిత్రనెరిగిన...... చరితుడా....
నీ మనసు ఆలోచించదా....
అస్తిత్వం లేని శూన్యమవుతుంది
అన్నీ తెలిసి మిన్నకుండకు.....
హత్యచేస్తుంది ఆంగ్ల కవిత
అంతమవుతుంది అమ్మభవిత .....

# చూసుకో నన్ను పదిలంగా...

- యం. సుధాకర్, AML 02.

నేస్తం !
చూసుకో నన్ను పదిలంగా !
నీ చేతిలో అద్దాన్నేమో - పగలగలను, నిన్నే గాయపరచగలను
పదిలంగా చూస్తే నీ రూపాన్ని నాలో చూపించగలను.
చూసుకో నన్ను పదిలంగా !
నీ దారిలో దీపాన్నేమో - రగలగలను, నిన్నే దహించగలను
పదిలంగా చూస్తే నీ దారిలో వెలుగును పంచే
జ్యోతిని కాగలను.
చూసుకో నన్ను పదిలంగా !
నిన్ను అల్లుకున్న స్నేహతీగనేమో - బిగవగలను;
ప్రాణం తీయగలను
పదిలంగా చూస్తే మల్లెతీగనై నిన్ను అల్లుకుని నీ జీవితానికి
సుగంధాన్ని పంచగలను.

# నిర్మలమాత

- పి. ప్రకాశరావు, TB 84



'నిర్మలమైన' మనస్సుతో
ప్రసవ వేదన బాధలతో
ఈ జన్మను 'ప్రసాదించావు'.
నీ జోల పాటల విందుతో
వెన్నెల వంటి నీ మమతతో
అనురాగ పల్లకిలో పెంచావు.
కష్టాల్లో నేనున్నప్పుడు
ఆదుకున్నావు నీ మాతృ ప్రేమతో
నీ చల్లని నీడలో కాపాడావు
వందన మిదియే 'నిర్మల' మాత....



# ఎవరికి తెలుసు?



- పి. లక్ష్మీ ప్రవీణ్, DC 28

సకల కళలు విలసిల్లిన సువిశాల
సస్యశ్యామల భరత ఖండం
అతల వితల లోకాలను తలదన్నిన హిమశిఖరాల సౌందర్యం
ఇది ఒకనాడు.... మరి ఈనాడు?
కల్లలు ఎల్లలు దాటిన సందర్భాలు కోకొల్లలు
భరతమాత తలపై రక్తాభిషేకం జరుగు (పు) తున్న రోజులు...!
మంచితనాన్ని చేతకాని తనంగా భావిస్తున్నాయి ముష్కరమూకలు
కనులున్న గుడ్డి పాశ్చాత్య గుంపులు కనలేకున్నాయి ఈ ఆగడాలు
నోరున్న మూగశరీరాలు చెప్పలేకున్నాయి చూసిన నిజాలు
అందుకేనేమో? వేదభూమిలో ఈ విపరీత పరిణామాలు...?
ఇంకెప్పుడు విశ్రాంతి తీసుకునేది మన సైనిక సోదరులు?
ఈ పరిస్థితిని మార్చుమని దేవుడిని కోరుకుందామనుకున్నా
కానీ, ఆ సాయినాధునికి, రఘునాధునికి కూడదా తప్పలేదు
'ఆ లష్కరే (ముష్కర) ఘాతం
ఇక ఏనాధుడు లేని అభాగ్యులకు దిక్కెవరో? ఇంకెవరో?
ఎవరికి తెలుసు?

కాలుజారితే తీసుకోవచ్చుగాని, నోరుజారితే తీసుకోగలమా !

# ఎడబాటు



- ఆర్. భరద్వాజ, RA 17.



ఓ పావురమా! ఎందుకు ఎగిరిపోతావు ?
అలసిపోతావని తెల్సి.
ఓ మంచు చినుకా ! ఎందుకు పూవై పూస్తావు ?
వాడిపోతావని తెల్సి.
ఓ సెలయేరా ! ఎందుకు గల గల ప్రవహిస్తావు ?
కడలిలో కలుస్తావని తెల్సి.
ఓ మనసా ! ఎందుకు ఆశపడతావు ?
పొందలేవని తెల్సి.
ఓ హృదయమా ! ఎందుకు ప్రేమిస్తావు ?
ఓడిపోతావని తెల్సి
ఓ ప్రేమా ! ఎందుకు ఆరాటపడతావు?
గాయపడతావని తెల్సి.
ఓ ప్రియ నేస్తమా ! ఎందుకు కలుస్తావు?
ఎడబాటు అవుతావని తెల్సి.
ఓ స్నేహితుడా ! ఎందుకు స్నేహం చేస్తావు?
చివరికి విడిపోతావని తెల్సి.
ఓ వాయువా! ఎందుకు వీస్తావు ?
అగ్ని రగిలి పెద్దదవుతుందని తెల్సి.

# అమ్మ



- గోక అనీల్ కుమార్, RCP 17

వంశాంకురాన్ని తన రూపంతో
ప్రతిరూప మివ్వాలనే కోరికతో
తనలో నిన్ను పెంచుతూ
నీ కోసం తను బ్రతుకుతూ

నవమాసాలు మోసి
నరక యాతన అనుభవించి
నీకు జన్మనిచ్చి
ప్రమోదాన్ని పొందే సహన మూర్తి

ఆకలితో తల్లడిల్లే నీకు
ప్రేమతో క్షీరామృతాన్నందించే
లాలనలో పాలనలో
ప్రేమను పంచే అమృతమూర్తి

శిశువు చేష్టలన్నీ ఇష్టంగా చూస్తూ
మనసంతా బిడ్డ తలపులతోనే గడిపేస్తూ
మానవాళి మనుగడకే రుపాన్నిస్తూ
అంబరమంత సంబరాన్ని పొందే ఆనందమయి

ప్రేమకి స్వరూపం ........
అనురాగానికి ప్రతి రూపం .......
మమతకు మరో రూపం .......
సహనానికి సాకారం .......
"అమ్మ"

# కవిత్వం వ్రాయను ...!

- ఎమ్. స్వామి నాథమ్, DB 39



కవిలోని తీయని భావమా
పదునైన మాటల సమూహమా
హృదయాలను కదిలించే మంత్రమా
ఊహాలకు రూపం నువ్వు సుమా
అనంతమైన భావమా
అవధులు లేని సముద్రమా
ఓ కవిత్వమా !

నేస్తమా నా మదిలో చిరు దీపమా
కోటి కాంతుల రత్నమా
కోహినూరు వజ్రమా
చక్కని చెక్కిన శిల్పమా
అలు చిప్పలో ఆణిముత్యమా !

కవ్వించే నవ్వులతో
ఓరకంటి చూపుతో
సొట్టపడిన బుగ్గలతో
నవ్వించి నమ్మించి
మాయచేసి మంత్రమేసి
నా మనసే దొంగిలించి
నువ్వే నా లోకమని
నువ్వు లేనిదే చీకటని
ఆ సొంతం భ్రమింపచేసి
ప్రేమలో పడవేసి
పార్కుల వెంట తిప్పేసి
గుండెలనే పిండేసి
పర్సులనే ఖాళీచేసి
నా సమయాన్నీ వృధాచేసి
చివరకు నేనెవరో తెలియనంటూ
హ్యాండ్ యిచ్చిన తిప్పులాడి,
వగలాడి..... .... నీకు నేనిచ్చే
శిక్ష
ఇక నేను కవిత్వం వ్రాయను.

# 'పతి' పదాలు



- సుంకర. కోటేశ్వరరావు, NO 55

లక్ష్యాన్ని ఛేదించువాడు లక్ష్యాధిపతి
లక్షలకు అధిపతి లక్షాధిపతి
లక్ష్మీదేవికి పతి లక్ష్మీపతి
ప్రాణులన్నిటికి అధిపతి పశుపతి
శ్రీకృష్ణుని మరోపేరు సత్యాపతి
రోగాలను నయంచేసేది హోమియోపతి
ఇది కాదంటే ఉందిగా అల్లోపతి
ధర్మాన్ని రక్షించేది న్యాయాధిపతి
అయోధ్య రాముడు సీతాపతి
శ్రీనివాసునికి ప్రసిద్ధి తిరుపతి
ఇక కౌనబనేగా కరోడ్‌పతి

పంచుకుంటే పెరిగేది బంధం-తెంచుకుంటే తెగిపోయేది అనుబంధం

# స్నేహం

- పి. రవి. యస్.జె., AGH 20





నేడు కలిసి - రేపు వీడని
కలకాని - కలికాలపు
మరువలేని - మరపురాని
యుగం మారినా - తరం మారినా
మాసిపోని - మరింత బలమై
వీడిపోని - శక్తిమంతమైన
అనుభవించిన - ఊహలకందని
అనిర్వచనీయమైన - అనుభూతులను
ఆరగిస్తూ - ఆలోచన కతీతమైన
అపోహలకు తావులేని - అనుమానాలు చెందని
అపనమ్మకాలు లేని - బాహ్య సౌందర్యాన్ని గుర్తించని
కరగని - కలగా మిగలని
మలినం లేని - మల్లెవంటిదైన
వింతైన - అందమైన
మంచితనంతో - మరువరాని మమతానురాగాలకు ప్రతి
రూపమై, పరిమళాన్ని వెదజల్లే పవిత్ర ప్రేమతో కూడినది స్నేహం

# చింతించకు

- జె. కోటి రెడ్డి, TM 22



చదువుకోసమా మీ చింత
లొయోల వుంది మనచెంత
నేర్చుకో విద్య కావలసినంత
వినిపించుకో టీచర్లు చెప్పినదంతా
వృధాచేయకు నీ సమయాన్నంతా
పెంచుకో విజ్ఞానాన్ని కొంత
కష్టపడు నీవు సాధ్యమైనంత
తెచ్చుకో మంచి ర్యాంకు జిల్లాకంతా
తెచ్చిపెట్టు కాలేజీకి పేరుకొంత

# లక్ష్మీ కటాక్షం

- టి. రవి కిరణ్, యస్.ఇ.టి. 4



మొన్ననే వచ్చింది సంక్రాంతి లక్ష్మి
ఆమెతో వచ్చింది ధాన్యలక్ష్మి
రైతులకు అందించింది ధనలక్ష్మి
యువత వెన్నుతట్టింది సాహసలక్ష్మి
ఆడపడుచులకు సౌభాగ్యాన్నిచ్చింది మహాలక్ష్మి
భారతదేశాన్ని కరుణించింది సంతానలక్ష్మి
సైనికులను ఉత్తేజపరిచింది ధైర్యలక్ష్మి
శత్రువులపై కన్నెర్ర చేసింది వీరలక్ష్మి
భారతదేశాన్ని వరించింది విజయలక్ష్మి

మిత్రుని ప్రేమించుట గొప్పకాదు, శత్రువుని ఆదరించడమే గొప్ప

## విజయం



- బర్రె, జగన్మోహనరావు, D2-01

విజయం అల్లంత దూరాన ఉన్న
నా మనసుకు తెరవెనకున్నట్లుంది
అది ఎండ మావిలా కనబడుతుంది
విజయానికి ప్రయత్నం ఉందని మరిచి
పగటి కలలు కంటున్నాను.

తీరం చేరకముందే
ఊహలు అలలాలేచి
ఆకాశాన్ని తాకుతున్నాయి
ఆటు - పోటుల మధ్య అల్లాడిన
జీవితమనే నావ తీరాన్ని
చేరేదెప్పటికి...?

అందుకు కాలాన్ని అడిగి చూడు
కాలు ముందుకు వేసి చూడు
మనసు స్తిమితం లేక
ఆశను నిరాశ చేయక
వెలుగుతున్న దీపాన్ని ఆర్పివేయక....

చీమను చూసి శ్రమించు
సాలెపురుగును చూసి మళ్ళీ ప్రయత్నించు
కాని నిజం నిప్పులాంటిది
"కష్టేఫలి" అన్నది మరువకు
విజయం నీ వశమౌవృతుందంటుంది విజయలక్ష్మి

## అమ్మ

- కె. దేవేంద్రరావు, NO 72

గర్భంలో నవమాసాలు మోసి
ఈ లోకపు వెలుగు చూపిన మహా తేజస్వి
అనురాగానికి, ఆప్యాయతకు
మారుపేరయిన ప్రేమమూర్తి
ఈ జన జీవన ప్రవంతితో
పొత్తుకుదుర్చుకున్న దైవ మూర్తి
మనకు సేవలందించడానికి ఎదురుచూస్తూ
ఆకలిదప్పులు తీర్చే మహిమానువర్తి
తోటివారితో ఎలామెలగాలో
తెలివితేటలు నేర్పే ఆదర్శమూర్తి
దైవానికి సైతం మాతృప్రేమను
పంచిన మాతృమూర్తి
మనమందరం ఋణపడ్డ మాతృదేవత 'అమ్మ'



## వెన్నెలకై ఆరాటం

- డి. రాజు (చందు), DET 17





పండు వెన్నెలా ! నీవు పంజరంలో ఉన్నావా !
పగలంతా వెతికాను నీ రాక కోసం. కాని
నా మతి భ్రమించి ఒక క్షణం ఆలోచిస్తే
నీ రాక రాత్రికదా అని మదిలో తట్టింది.
రేయి నెలవంకలై వస్తావని
నే పడే తపన సంధ్యాకాలపు
సూర్యుడు చూసి జాలిపడి అస్తమించాడు.
ఆ క్షణం మొదలు నీరాకై ఎదురు చూస్తున్న
నానయనాలు
రెప్పపాటుకు కూడా సమయం ఇవ్వటం లేదు.
కానీ వెన్నెలా....... తరువాత తెలిసింది.
నా వెన్నెల కోసం నేను అమావాస్య రోజు
ఆరాటపడుతున్నానని.

## దేవుడు

- జి. రాజ్ కుమార్, NGH 01





నేను,

సూర్య, చంద్ర, నక్షత్రాల్ని అడిగా....
భూమి, ఆకాశ, పాతాళలోకాల్ని అడిగా....
కొండ, కోన, గుట్టల్ని అడిగా....
గాలి, నీరు, మంటల్ని అడిగా....

మొక్క, చెట్టు - చేమల్ని అడిగా....
పక్షి, జంతు పురుగుల్ని అడిగా....
సెలయేరు, నది, సముద్రాల్ని అడిగా....
పగటిని, సంధ్యని, రాత్రుల్ని అడిగా....

అందాల్నడిగా.... సౌందర్యాల్నడిగా....
పువ్వుల్నడిగా..... పండ్లనడిగా .....
జీవాన్నడిగా.... శూన్యాన్నిడిగా .....
ఆత్మనడిగా .... అంతరాత్మనడిగా....

మీ జీవనాధార - మనుగడలకు,
శక్తులకు కారణం ఎవ్వరు? అని.
వెంటనే "దేవుడు" అని సమాధానమిచ్చాయి
మానవ మనుగడకూ "దేవుడే" ఆధారం !

పొరపాటు చేయనివాడు జీవితంలో ఏపని చేయలేడు

## లొయోలా

- అవిన్స్, NP 34.



మంచితనానికి ప్రతీక
నవ్యరీతులకు పీఠిక
నిజ స్నేహితుల కూడిక
మంచి ఫాదర్ల పోలిక

దేన్నైన సాధించే కోరిక
జ్ఞాన రస ప్రవాహిక
చదువులకే మార్గదర్శిక
కానేరదు ఇతరులతో పోలిక

సంస్కృతీ సమ్మేళనమాలిక
కల్గిస్తుంది వివేక దీపిక
పచ్చని చెట్లు, పక్షుల కలయిక
ఈ కాలేజీ మన పాలిట కానుక

ఆంధ్రావనికే మంచి పేరిక
లేదు లేదు మనకెదురిక
జేజే అనాలి ప్రతి నాలుక
అందుకే మీరందరూ చేరాలిక



## అవయవాల సరదా

- టి. అరుణ్ కుమార్, NC 48



బాదుకోవడం తలకు సరదా
కొట్టి పిలవడం కన్నుకు సరదా
పిండి వసూలు చేయడం ముక్కుకు సరదా
మెలిపెట్టించు కోవడం చెవికి సరదా
వెక్కిరించడం నాలుకకు సరదా
చెప్పుల నవృతాననడం చర్మానికి సరదా
కొట్టుకోవడం గుండెకు సరదా
గుయ్యిమనడం గూబకు సరదా
పెరగడం పొట్టకు సరదా
పేలడం వీపుకు సరదా
అడ్డుపడటం మోకాలుకు సరదా
ప్రేమలో పడటం మనసుకు సరదా
సవాల్ చేయడం తొడకు సరదా
బలం చూపడం పిక్కకు సరదా
గెంటించుకోవడం మెడకు సరదా
చిట్లడం నరాలకు సరదా
గిల్లుకోవడం గోళ్ళకు సరదా
రాలడం పళ్ళకు సరదా
మొట్టించుకోవడం తలకు సరదా
ఇలా వ్రాయడం నాకు సరదా !

# స్నేహ బంధం

- వి. హరీష్ రాహుల్, TH 17.



అనురాగాలు కలది
ఆప్యాయత పెంచునది
జగత్తులో విలువైనది
ప్రేమామృతాలు కలటి బంధం "అదే స్నేహబంధం"

మంచిని పెంచునది
మరువరానిది
కల్మషం లేనిది
వెలకట్ట లేనిది బంధం "అదే స్నేహబంధం"

అమృత తుల్యమైనది
మమతాను రాగాలు పెంచునది
ఎవరు ఊహించరానిది
ఉన్నత శిఖరాలందించునది
పేద ధనిక భేదం లేనిటి బంధం "అదే స్నేహబంధం"

చిన్న పెద్ద తారతమ్యంలేనిది
కులమతాల వ్యత్యాసం లేనిది
స్త్రీ పురుష భేదం లేనిది
సుగంధ పరిమళాలు కలటి బంధం "అదే స్నేహబంధం"

మల్లెకన్న తెల్లనిది
మకరందం కన్నా తియ్యనిది
మనసులు కలిపేది
విరోధానికి తావు లేనిటి బంధం "అదే స్నేహబంధం"

# ఎదురు చూపు

- పి. అల్ఫోన్స్ లిగోరి, ప్రయోగశాల,
భౌతిక శాస్త్రశాఖ



ఓ...... నా ప్రియ నేస్తమా !
మానవ జీవితం ఒక పజిల్ లాంటిది ;
ఈ జీవితం ఒక నీటి బుడగ లాంటిది ;
ఈ బుడగలాంటి జీవితంలో ప్రతీ
మనిషి ఒక ఆనందాన్ని పొందాలని !
అనుకుంటూ ఉంటాడు ఇలా జీవితంలో
అలసి సొలసి ఉన్న వేళప్పుడు
నా యెద తలుపు తట్టావు ప్రేమగా
నిన్ను ఆహ్వానిస్తే లోపలికి రాగా
గడియ పెట్టావు పజిల్ వీడిందని
ఆనందించేలోపు గుండెల్ని మండించి
అకస్మాత్తుగ కనుమరుగై వెళ్ళిపోయావు



ఈ జీవితం ఒక పోరాటం, మనిషి మనిషికి ఒక ఆరాటం
మయూరిలా నర్తించాలని ఆరాటపడతాడు
తన జీవితమంతా సుఖమయం కావాలని కోరుకుంటాడు
కానీ !
మానవుడిది ఒడిదుడుకుల బ్రతుకని తెలుసుకోలేక
ఎప్పుడూ ఆనందంగా ఉండాలని ఉబలాడ పడతాడు
వసంతం కోసం చకోర పక్షిలా వేచి చూశాను నీ కోసం.

టన్ను శాస్త్రజ్ఞానం కంటే-ఔన్సు అనుభవ జ్ఞానం మేలు

# సఖి

- సి.హెచ్. పవన్ కుమార్, NO 65

సఖీ !

నా మదిలోని చంద్రముఖి

నువ్వే నా ప్రియసఖీ !

చెలీ

వసంతాల నెచ్చెలి

విరబూసిన జాబిలి !

భామా

అందాల సీమా

సొగసుసోయగాల హంగామా !

పువ్వు

విరబూసిన నవ్వు

చల్లని జాబిలి నువ్వు !

నీవా ఓ పూవా

వసంతమై రావా

నా మదిని మీటి పోవా !

అందం

నునులేత పూరేకుల చందం

తేనెలొలికే మాటల మకరందం

కాంతి కిరణాల సుమగందం

మనసులోని ప్రేమానందం

మనది వీడిపోని అనుబంధం !!



# గురితప్పుతున్న లక్ష్యం?

## (నక్సలిజం)

- జి అనిల్ కుమార్, RCP 17.

మీ పాద ముద్రల్ని చూపించొద్దు

భయం ఆవరిస్తుంది

విచ్చుకున్న ఎర్రమల్లెలకి

రక్త తర్పణం చెయ్యకండి

తిరుగుబాటు "వ్యవస్థ మీదే"

మనుషుల మీద కాదు

లక్ష్యం గురితప్పకూడదు

అదుపు తప్పిన గమనాన్ని

ప్రజల కోసం మార్చుకోండి

ప్రతీకారం "వ్యవస్థ" మీదే కానీ

కానీ మనుషుల మీద కాదు.

మనుషులంతా మానవత్వాన్ని పంచాలి

మారణ హోమానికి కాదు

స్మశాన భూమిని వికసింపచెయ్యాలి

సమాధులు కట్టకూడదు.

లక్ష్యాన్ని మూలంలోనే ఛేదించాలి

కానీ ఎంతసేపు కొమ్మల్ని నరుకుతారు?

అందుకే మళ్ళీ చెప్తున్నా

తిరుగుబాటు "వ్యవస్థ" మీదే కాని

మనుషుల మీదకాదు ... కాకూడదు.



# జై - జవాన్

- జి. రాజేష్, NEM-13



దేశ సరిహద్దుల్లో కురుస్తుంది గుళ్ళవర్షం
ముమ్మరంగా సాగుతుంది భూతలపోరు
ఉన్నారు సైనికులంతా అప్రమత్తులై
దేశమాత మానాన్ని కాపాడుటకై
ముందుకు సాగారు వీరజవాన్లు
ఓ సైనికుడా ! నీకు లేదా ప్రాణం తీపి?
ప్రాణాలు సైతం లెక్కచేయక
వీరుడిలా ముందుకు సాగుతున్నావు
నీ తపనంతా దేనికోసం?
అది నీ కర్తవ్యమా? లేక నీ మాతృ ప్రేమా?
కాదు ! కాదు !
ఆ రెండూ నీ లక్షణాలే
విరుచుకుపడ్డారు శత్రువులపై మదించిన ఏనుగులా
తరిమి కొట్టారు శత్రువులను పోరాడినంతసేపు
ఆ సమరంలో నేలకొరిగారు ఎందరో ధీరులు
చీల్చుకెళ్ళాయి తూటాలు అణువణువులోను
నేలకూలినాయి దేహాలు జీవచ్ఛవాలై
ప్రళయకాలం శాంతించినట్లుగా
శాంతించింది ఆ సమరం.
ఎదురు చూస్తుంది ఓ అభాగ్యురాలు
తనయుడి రాకపోసం
విధవరాలిగానే మిగిలిన తాను
ఎదురు చూసింది కళ్ళుకాయలు కట్టేట్టు
తండ్రిజాడలో పయనిస్తున్న పుత్రుడు
వస్తున్నాడని కబురు ఎరిగి
ప్రమోదం చెందింది ఆ తల్లి
అతడింకా పరిణయమాడలేదు
శుభసందర్భాన అలిని తెచ్చింది
తన తనయుడికి
నిలువలేదు వాళ్ళ సంతోషం ఎంతోకాలం
మూడున్నాళ్ళ ముచ్చటగానే మిగిలింది
పిలుపు వచ్చింది అతనికి కమాండర్ నుండి
చెప్పారు కన్నీళ్ళతో వీడ్కోలు
ముందుకు సాగింది కాలం
ముమ్మరంగా సాగుతోంది సంగ్రామం
ఎందరో ధీరులు క్షతగాత్రులయ్యారు
టెలిగ్రాం వచ్చింది పుత్రుడు నేలకొరిగాడని
ఆ తల్లి ఆవేదన అంతా ఇంతా కాదు
ఎవరు తీర్చగలరు ఆమె కడుపు తీపిని.

# లొయోలా

- అవిన్స్, NP 34.



మంచితనానికి ప్రతీక
సత్ప్రవర్తనలకు వేదిక
నిజ స్నేహితుల కూడిక
మంచి ఫాదర్ల పాలిక

దేన్నైన సాధించే కోరిక
జ్ఞాన రస ప్రవాహిక
చదువులకే మార్గదర్శిక
కానేరదు ఇతరులతో పోలిక

సంస్కృతి సమ్మేళనమాలిక
కల్గిస్తుంది వివేక దీపిక
పచ్చని చెట్లు, పక్షుల కలయిక
ఈ కాలేజీ మన పాలిట కానుక

ఆంధ్రావనికే మంచి పేరిక
లేదు లేదు మనకెదురిక
జేజే అనాలి ప్రతి నాలుక
అందుకే మీరందరూ చేరాలిక



# అవయవాల సరదా

- టి. అరుణ్ కుమార్, NC 48



బాదుకోవడం తలకు సరదా
కొట్టి పిలవడం కన్నుకు సరదా
పిండి వసూలు చేయడం ముక్కుకు సరదా
మెలిపెట్టించు కోవడం చెవికి సరదా
వెక్కిరించడం నాలుకకు సరదా
చెప్పుల నవ్వుతాననడం చర్మానికి సరదా
కొట్టుకోవడం గుండెకు సరదా
గుయ్యిమనడం గూబకు సరదా
పెరగడం పొట్టకు సరదా
పేలడం వీపుకు సరదా
అడ్డుపడటం మోకాలుకు సరదా
ప్రేమలో పడటం మనసుకు సరదా
సవాల్ చేయడం తొడకు సరదా
బలం చూపడం పిక్కకు సరదా
గెంటించుకోవడం మెడకు సరదా
చిట్లడం నరాలకు సరదా
గిల్లుకోవడం గోళ్ళకు సరదా
రాలడం పళ్ళకు సరదా
మొట్టించుకోవడం తలకు సరదా
ఇలా వ్రాయడం నాకు సరదా !

# స్నేహ బంధం

- వి. హరీష్ రాహుల్, TH 17.



అనురాగాలు కలది
ఆప్యాయత పెంచునది
జగత్తులో విలువైనది
ప్రేమామృతాలు కలటి బంధం "అదే స్నేహబంధం"

మంచిని పెంచునది
మరువరానిది
కల్మషం లేనిది
వెలకట్ట లేనిది బంధం "అదే స్నేహబంధం"

అమృత తుల్యమైనది
మమతాను రాగాలు పెంచునది
ఎవరు ఊహించరానిది
ఉన్నత శిఖరాలందించునది
పేద ధనిక భేదం లేనిటి బంధం "అదే స్నేహబంధం"

చిన్న పెద్ద తారతమ్యంలేనిది
కులమతాల వ్యత్యాసం లేనిది
స్త్రీ పురుష భేదం లేనిది
సుగంధ పరిమళాలు కలటి బంధం "అదే స్నేహబంధం"

మల్లెకన్న తెల్లనిది
మకరందం కన్నా తియ్యనిది
మనసులు కలిపేది
విరోధానికి తావు లేనిటి బంధం "అదే స్నేహబంధం"

# ఎదురు చూపు

- పి. అల్ఫోన్స్ లిగోరి, ప్రయోగశాల,
భౌతిక శాస్త్రశాఖ



ఓ...... నా ప్రియ నేస్తమా !
మానవ జీవితం ఒక పజిల్ లాంటిది ;
ఈ జీవితం ఒక నీటి బుడగ లాంటిది ;
ఈ బుడగలాంటి జీవితంలో ప్రతీ
మనిషి ఒక ఆనందాన్ని పొందాలని !
అనుకుంటూ ఉంటాడు ఇలా జీవితంలో
అలసి సొలసి ఉన్న వేళప్పుడు
నా యెద తలుపు తట్టావు ప్రేమగా
నిన్ను ఆహ్వానిస్తే లోపలికి రాగా
గడియ పెట్టావు పజిల్ వీడిందని
ఆనందించేలోపు గుండెల్ని మండించి
అకస్మాత్తుగ కనుమరుగై వెళ్ళిపోయావు
ఈ జీవితం ఒక పోరాటం, మనిషి మనిషికి ఒక ఆరాటం
మయూరిలా నర్తించాలని ఆరాటపడతాడు
తన జీవితమంతా సుఖమయం కావాలని కోరుకుంటాడు
కానీ !
మానవుడిది ఒడిదుడుకుల బ్రతుకని తెలుసుకోలేక
ఎప్పుడూ ఆనందంగా ఉండాలని ఉబలాడ పడతాడు
వసంతం కోసం చకోర పక్షిలా వేచి చూశాను నీ కోసం.



టన్ను శాస్త్రజ్ఞానం కంటే-ఔన్సు అనుభవ జ్ఞానం మేలు

## సఖి

- సి.హెచ్. పవన్ కుమార్, NO 65

సఖి !

నా మదిలోని చంద్రముఖి

నువ్వే నా ప్రియసఖి !

చెలి

వసంతాల నెచ్చెలి

విరబూసిన జాబిలి !

భామా

అందాల సీమా

సొగసుసోయగాల హంగామా !

పువ్వు

విరబూసిన నవ్వు

చల్లని జాబిలి నువ్వు !

నీలా ఓ పూలా

వసంతమై రావా

నా మదిని మీటి పోవా !

అందం

నునులేత పూరేకుల చందం

తేనెలొలికే మాటల మకరందం

కాంతి కిరణాల సుమగందం

మనసులోని ప్రేమానందం

మనది వీడిపోని అనుబంధం !!



## గురితప్పతున్న లక్ష్యం?

## (నక్సలిజం)

- జి అనిల్ కుమార్, RCP 17.

మీ పాద ముద్రల్ని చూపించొద్దు

భయం ఆవరిస్తుంది

విచ్చుకున్న ఎర్రమల్లెలకి

రక్త తర్పణం చెయ్యకండి

తిరుగుబాటు "వ్యవస్థ మీదే"

మనుషుల మీద కాదు

లక్ష్యం గురితప్పకూడదు

అదుపు తప్పిన గమనాన్ని

ప్రజల కోసం మార్చుకోండి

ప్రతీకారం "వ్యవస్థ" మీదే కానీ

కానీ మనుషుల మీద కాదు.

మనుషులంతా మానవత్వాన్ని పంచాలి

మారణ హోమానికి కాదు

స్మశాన భూమిని వికసింపచెయ్యాలి

సమాధులు కట్టకూడదు.

లక్ష్యాన్ని మూలంలోనే ఛేదించాలి

కానీ ఎంతసేపు కొమ్మల్ని నరుకుతారు?

అందుకే మళ్ళీ చెప్తున్నా

తిరుగుబాటు "వ్యవస్థ" మీదే కాని

మనుషుల మీదకాదు ... కాకూడదు.



# జై - జవాన్

- జి. రాజేష్, NEM-13



దేశ సరిహద్దుల్లో కురుస్తుంది గుళ్ళవర్షం
ముమ్మరంగా సాగుతుంది భూతలపోరు
ఉన్నారు సైనికులంతా అప్రమత్తులై
దేశమాత మానాన్ని కాపాడుటకై
ముందుకు సాగారు వీరజవాన్లు
ఓ సైనికుడా ! నీకు లేదా ప్రాణం తీపి?
ప్రాణాలు సైతం లెక్కచేయక
వీరుడిలా ముందుకు సాగుతున్నావు
నీ తపనంతా దేనికోసం?
అది నీ కర్తవ్యమా? లేక నీ మాతృ ప్రేమా?
కాదు ! కాదు !
ఆ రెండూ నీ లక్షణాలే
విరుచుకుపడ్డారు శత్రువులపై మదించిన ఏనుగులా
తరిమి కొట్టారు శత్రువులను పోరాడినంతసేపు
ఆ సమరంలో నేలకొరిగారు ఎందరో ధీరులు
చీల్చుకెళ్ళాయి తూటాలు అణువణువులోను
నేలకూలినాయి దేహాలు జీవచ్ఛవాలై
ప్రళయకాలం శాంతించినట్లుగా
శాంతించింది ఆ సమరం.
ఎదురు చూస్తుంది ఓ అభాగ్యురాలు
తనయుడి రాకపోసం
విధవరాలిగానే మిగిలిన తాను
ఎదురు చూసింది కళ్ళుకాయలు కట్టేట్టు
తండ్రిజాడలో పయనిస్తున్న పుత్రుడు
వస్తున్నాడని కబురు ఎరిగి
ప్రమోదం చెందింది ఆ తల్లి
అతడింకా పరిణయమాడలేదు
శుభసందర్భాన ఆలిని తెచ్చింది
తన తనయుడికి
నిలువలేదు వాళ్ళ సంతోషం ఎంతోకాలం
మూడున్నాళ్ళ ముచ్చటానే మిగిలింది
పిలుపు వచ్చింది అతనికి కమాండర్ నుండి
చెప్పారు కన్నీళ్ళతో వీడ్కోలు
ముందుకు సాగింది కాలం
ముమ్మరంగా సాగుతోంది సంగ్రామం
ఎందరో ధీరులు క్షతగాత్రులయ్యారు
టెలిగ్రాం వచ్చింది పుత్రుడు నేలకొరిగాడని
ఆ తల్లి ఆవేదన అంతా ఇంతా కాదు
ఎవరు తీర్చగలరు ఆమె కడుపు తీపిని.

# అమ్మ

- దర్శి. రాజేశ్వరరావు, DC 50

మరపురాని మరువలేని మధుర వరం అమ్మ
ప్రేమానురాగాలకు మరోపేరు అమ్మ
శాంతి కాముకతకు మూలమే అమ్మ
మానవ మనుగడకు ఆధారం అమ్మ

లోకంలో ఎంతో విలువైనది అమ్మ
కష్టాలన్నీ ఓర్పుతో భరించేది అమ్మ
అమృత రూపానికి మారుపేరే అమ్మ
మానవ జీవితాలను పరిమళం చేస్తుంది అమ్మ

ఆ అమ్మ ప్రేమను చెప్పలేము మాటల్లో
వ్రాయలేము వ్రాతలతో, చూపలేము చేష్టలతో,
పాడలేము గానంతో, అమ్మ మనసు ప్రేమకు ప్రతిరూపం
ఆ దేవుడే అమ్మ రూపంలో అందరి వద్ద ఉంటున్నాడు.
అమ్మ అంటే 'అనురాగ "మమ" కారాల సమ్మేళనం.

# కీర్తి కోసం

బి. నాగేశ్వరరావు, NC 6



నీ అంతరాత్మకు నీవిచ్చే స్ఫూర్తి
అవుతుంది మున్ముందు చరిత్ర జగతికి కీర్తి
అజ్ఞానంలో అలమటించే ఓ నిరాడంబర మూర్తి
నీవు సేకరించి పొందిస్తున్న జ్ఞానమే నీ జీవితానికి పరిపూర్తి
పంచాలి నువ్వు మంచిని అందరికి ఆర్తితో
పొందాలి మనం సమున్నత కీర్తి.

# నిజం

- పి.వి. సుబ్బారావు, RA 19



అబద్ధం జయిస్తుంది ఒకసారి
నిజం జయిస్తుంది ప్రతిసారి.
నీవు చేసే తప్పు
అది మరొకరికి ముప్పు
ముందు చేస్తారు తప్పులు
తరువాత పడతారు తిప్పలు.
తప్పులు చేస్తారు అందరు
వాటిని సరిదిద్దుకుంటారు కొందరు.
కనిపించని దేవుని కన్నా
కని, పెంచిన తల్లితండ్రులే మిన్న.
విద్యార్థి పరీక్ష వ్రాస్తాడు డిగ్రీ కోసం
గురువు వెతుకుతాడు తప్పుల కోసం
ప్రతి మనిషికి ఉండాలి లక్ష్యం
దాన్ని చేయకూడదు నిర్లక్ష్యం
చిన్నతనంలో చదవకపోవడం అంటే యిష్టం
తరువాత జీవితమంతా కష్టం.
జీవితకాలం విలువ తెలియాలంటే
ఒక మహావ్యక్తి జీవిత గ్రంథం చదవాలి మనం.



ఇతరులను సంస్కరించటానికి ముందు నిన్ను నీవు సంస్కరించుకో

# కాలేజ్ లైఫ్

- ఆర్. భరద్వాజ, RA 17







ఈ రోజుల్లో కాలేజి పిల్లలు అంటారు మేము అన్నింట్లో "First" అని.
కాని చెప్పరు వారు చదువులో "Waste" అని.
ఇంటి దగ్గర అంటారు "College is must" అని.
కాలేజి దగ్గర అంటాడు "Bunking is best" అని.
కాలేజి బంక్ కొట్టి అంటారు "We are bright" అని
క్లాసులు ఎగ్గొట్టి అంటారు "This is right" అని.
ప్రిన్సిపాల్ అడిగితే అంటారు "This is Last" అని.
పరిక్షలని చదువుమన్నప్పుడు అంటారు "We want Rest" అని.
కాలేజి రోజుల్లో అంటారు "We have Spirit" అని.
కాలేజి చివరి రోజు శపథం చేసి అంటారు "We will get Merit" అని.
పరిక్ష రేపనగా అంటారు "Past is past" అని.
పరిక్షలల్లో తప్పితే అంటారు "College is Worst" అని.
అందరూ తిడుతున్నప్పుడు అంటారు "Don't break our Heart" అని.

# స్ఫూర్తి

- బి. శివపార్వతి, MBA 37



"అందమైన ఇంత పెద్ద ప్రపంచాన్ని చూడ్డానికి
చిన్న చిన్న - ఈ రెండు కళ్ళూ చాలు
లోకాలెన్ని ఉన్నా అన్నిటినీ ఊహించేందుకు....
చిన్న మెదడు చాలదా?
ఎంత దూరమైనా - నడవాలని ఉండాలే గానీ....
కాళ్ళు రెండు సరిపోవా?
బాధ, సంతోషం, ఏదయినా భరించేది
ఈ గుప్పెడు మనసేకదా!
వెలుగు చీకట్లను మనం పంచుకోవాలంటే
ఉన్నది ఈ జీవితమే
లభించిన స్ఫూర్తి చిన్నదే అయినా
సాధించే విజయం గొప్పదే కావచ్చుగా...!



# ఆలోచించు

- జి. రాజ్ కుమార్, NGH 01

ఆలయం అని ఒకడు, దేవాలయం అని వేరొకడు
శివాలయం అని ఒకడంటే లేదు రామాలయం అని ఇంకొకడు.
గుడి అని ఒకడు, చర్చీ అని వేరొకడు
మఠం అని ఒకడంటే లేదు, మసీదు అని ఇంకొకడు కానీ,
ఈ ఆలయాల నిలయం మానవ "హృదయం"
అని మనిషి నమ్మడం లేదు.

బ్రహ్మ అని ఒకడు, బుద్ధుడు అని వేరొకడు
శివుడు అని ఒకడంటే లేదు సాయిబాబా అని ఇంకొకడు.
దుర్గమ్మ అని ఒకడు, మరియమ్మ అని వేరొకడు
ఏసుక్రీస్తు అని ఒకడంటే లేదు మహ్మద్ అని ఇంకొకడు. కానీ,
ఈ మహానుభావులందరి కలయికే "మానవుడు"
అని మనిషి నమ్మడం లేదు.

జాలి అని ఒకడు, దయ అని వేరొకడు
కరుణ అని ఒకడంటే లేదు ఆదరణ అని వేరొకడు.
అభిమానం అని ఒకడు, ఆప్యాయత అని వేరొకడు
సంతోషం అని ఒకడంటే, లేదు సమాధానం అని ఇంకొకడు. కానీ,
ఈ సద్గుణాల ప్రమేయమే "మానవత్వమని మనిషి నమ్మడం లేదు...

.... ఓ మనిషీ ఎక్కడ నీ వ్యక్తిత్వం?
ఏది నీ సాధికార ఆలోచనా విధానం?

# భారతీయుడా

- ఎం. ఆనంద్ కుమార్, NEH 13



సంస్కృతి సాంప్రదాయాలకు నిలయం
ఈ దేశం
నాగరికతకే పలికింది నాంది మనదేశం
శాంతికి సందేశం మనదేశం
భిన్నత్వంలో ఏకత్వం మన సందేశం !

కులాల అడ్డుగోడలు కూలగొట్టరా
మతసామరస్యాన్ని నిలబెట్టరా
సమతా మమతలను చాటిచెప్పరా
మానవతకే మద్దతు పలుకరా !

కల్లబొల్లి కబుర్లు కట్టిబెట్టరా
లంచగొండితనం నీవు వదలిబెట్టరా
బాధ్యతల్ని గుర్తెరిగి నీవు నడుచుకోరా
కుటుంబానికి నీవంతు బాసటనీయరా?

దేశమాత ఋణం తీర్చుకో !
శాంతి సమానత్వాలు సాధించరా
భావితరానికి నేతలం మనమేరా
దేశ కీర్తిని నలుదెసల చాటుదాం కదలరా !







# కలము

- కొమ్మనబోయిన వెంకట్రావు, AET 17






విజ్ఞానానికి 'కలము' తోడయితే సకలం
జయించవచ్చును. కదిలింది 'కలము' కదనరంగమునకు
సాహసించినది 'కలము' రణరంగమున
వెలసినది 'కలము' వైద్య, వైజ్ఞాన రంగమున
విరజల్లినది 'కలము' వ్యవసాయ రంగమున
వెలుగొందినది 'కలము' సాంస్కృతిక రంగమున
విజృంభించినది 'కలము' కవితా సాహిత్య రంగమున
చెదిరింది 'కలము' మనసు టెర్రరిజము వలన

# 'కార్డు' కబుర్లు

- హని, MBN 37



క్షేమ సమాచారాలకు - పోస్టుకార్డు
తిండి బట్టలకు - రేషన్ కార్డు
పెండ్లి పేరంటములకు - వెడ్డింగ్ కార్డు
విదేశీ ప్రయాణములకు - వీసా కార్డు
పెద్ద మనుషుల సందర్శనానికి - విజిటింగ్ కార్డు
శుభాకాంక్షలు చెప్పుటకు - గ్రీటింగ్ కార్డు
బ్యాగ్‌లో డబ్బు లేకుండా - ఎ.టి.యమ్ కార్డు
జీవితాలకు ఆశాజనకం - ఇంటర్వ్యూ కార్డు.

# ఎదురీత

- ఎస్ అంతోని, AB 33



ఎందాకా ఈ ఎదురీత?
ఎప్పటిదాకా ఈ విధిరాత?

ఈ ప్రవాహం ఎందాకా? ఎక్కడదాకా?
ఏముంది ఎక్కడ చూసినా కన్నీళ్ళు
ఎటుచూసినా కడగళ్ళు
మితిమీరిన ఆక్రందనలనే సంకెళ్ళలో
నిట్టూర్పులనే నిందల సంకటాల్లో
రోదనలనే వేదన వలయాల్లో
విసిగి వేసారిన విధి నిర్వహణల్లో

ఎందాకా ఈ ఎదురీత?
ఎప్పటిదాకా ఈ విధిరాత?

అలసి సొలసిన పోరాటమనే రహదారిలో
అగమ్య గోచరమైన జీవన విధానంలో
దరిదాపుల్లేని దూరతీరాలలో
మానవ జీవన సాహసయాత్ర !

తప్పదు జీవన పోరాటం
అదే విధిరాతలో ఎదురీత.



మనం ఎలా ఉండాలో వివేకం నేర్పుతుంది-మనం ఎలా ఉన్నామో సమాజం నేర్పుతుంది

# అమ్మ

- దర్శి. రాజేశ్వరరావు, DC 50

మరపురాని మరువలేని మధుర వరం అమ్మ
ప్రేమానురాగాలకు మరోపేరు అమ్మ
శాంతి కాముకతకు మూలమే అమ్మ
మానవ మనుగడకు ఆధారం అమ్మ

లోకంలో ఎంతో విలువైనది అమ్మ
కష్టాలన్నీ ఓర్పుతో భరించేది అమ్మ
అమృత రూపానికి మారుపేరే అమ్మ
మానవ జీవితాలను పరిమళం చేస్తుంది అమ్మ

ఆ అమ్మ ప్రేమను చెప్పలేము మాటల్లో
వ్రాయలేము వ్రాతలతో, చూపలేము చేష్టలతో,
పాడలేము గానంతో, అమ్మ మనసు ప్రేమకు ప్రతిరూపం
ఆ దేవుడే అమ్మ రూపంలో అందరి వద్ద ఉంటున్నాడు.
అమ్మ అంటే 'అ'నురాగ "మమ" కారాల సమ్మేళనం.

# కీర్తి కోసం



బి. నాగేశ్వరరావు, NC 6

నీ అంతరాత్మకు నీవిచ్చే స్ఫూర్తి
అవుతుంది మున్ముందు చరిత్ర జగతికి కీర్తి
అజ్ఞానంలో అలముటించే ఓ నిరాడంబర మూర్తి
నీవు సేకరించి పొందిస్తున్న జ్ఞానమే నీ జీవితానికి పరిపూర్తి
పంచాలి నువ్వు మంచిని అందరికి ఆర్తితో
పొందాలి మనం సమున్నత కీర్తి.

# నిజం



- పి.వి. సుబ్బారావు, RA 19

అబద్ధం జయిస్తుంది ఒకసారి
నిజం జయిస్తుంది ప్రతిసారి.
నీవు చేసే తప్పు
అది మరొకరికి ముప్పు
ముందు చేస్తారు తప్పులు
తరువాత పడతారు తిప్పలు.
తప్పులు చేస్తారు అందరు
వాటిని సరిదిద్దుకుంటారు కొందరు.
కనిపించని దేవుని కన్నా
కని, పెంచిన తల్లితండ్రులే మిన్న
విద్యార్థి పరీక్ష వ్రాస్తాడు డిగ్రీ కోసం
గురువు వెతుకుతాడు తప్పుల కోసం
ప్రతి మనిషికి ఉండాలి లక్ష్యం
దాన్ని చేయకూడదు నిర్లక్ష్యం
చిన్నతనంలో చదవకపోవడం అంటే యిష్టం
తరువాత జీవితమంతా కష్టం.
జీవితకాలం విలువ తెలియాలంటే
ఒక మహోవ్యక్తి జీవిత గ్రంథం చదవాలి మనం.



ఇతరులను సంస్కరించటానికి ముందు నిన్ను నీవు సంస్కరించుకో

# కాలేజ్ లైఫ్

- ఆర్. భరద్వాజ, RA 17







ఈ రోజుల్లో కాలేజి పిల్లలు అంటారు మేము అన్నింట్లో "First" అని.
కాని చెప్పరు వారు చదువులో "Waste" అని.
ఇంటి దగ్గర అంటారు "College is must" అని.
కాలేజి దగ్గర అంటాడు "Bunking is best" అని.
కాలేజి బంక్ కొట్టి అంటారు "We are bright" అని
క్లాసులు ఎగ్గొట్టి అంటారు "This is right" అని.
ప్రిన్సిపాల్ అడిగితే అంటారు "This is Last" అని.
పరిక్షలని చదువుమన్నప్పుడు అంటారు "We want Rest" అని.
కాలేజి రోజుల్లో అంటారు "We have Spirit" అని.
కాలేజి చివరి రోజు శపథం చేసి అంటారు "We will get Merit" అని.
పరిక్ష రేపనగా అంటారు "Past is past" అని.
పరిక్షలల్లో తప్పితే అంటారు "College is Worst" అని.
అందరూ తిడుతున్నప్పుడు అంటారు "Don't break our Heart" అని.

# స్ఫూర్తి

- బి. శివపార్వతి, MBA 37



"అందమైన ఇంత పెద్ద ప్రపంచాన్ని చూడ్డానికి
చిన్న చిన్న - ఈ రెండు కళ్ళూ చాలు
లోకాలెన్ని ఉన్నా అన్నీటినీ ఊహించేందుకు....
చిన్న మెదడు చాలదా?
ఎంత దూరమైనా - నడవాలని ఉండాలే గానీ....
కాళ్ళు రెండు సరిపోవా?
బాధ, సంతోషం, ఏదయినా భరించేది
ఈ గుప్పెడు మనసేకదా !
వెలుగు చీకట్లను మనం పంచుకోవాలంటే
ఉన్నది ఈ జీవితమే
లభించిన స్ఫూర్తి చిన్నదే అయినా
సాధించే విజయం గొప్పదే కావచ్చుగా... !



# ఆలోచించు

- జి. రాజ్ కుమార్, NGH 01

ఆలయం అని ఒకడు, దేవాలయం అని వేరొకడు
శివాలయం అని ఒకడంటే లేదు రామాలయం అని ఇంకొకడు.
గుడి అని ఒకడు, చర్చి అని వేరొకడు
మఠం అని ఒకడంటే లేదు, మసీదు అని ఇంకొకడు కానీ,
ఈ ఆలయాల నిలయం మానవ "హృదయం"
అని మనిషి నమ్మడం లేదు.

బ్రహ్మ అని ఒకడు, బుద్ధుడు అని వేరొకడు
శివుడు అని ఒకడంటే లేదు సాయిబాబా అని ఇంకొకడు.
దుర్గమ్మ అని ఒకడు, మరియమ్మ అని వేరొకడు
ఏసుక్రీస్తు అని ఒకడంటే లేదు మహ్మద్ అని ఇంకొకడు. కానీ,
ఈ మహానుభావులందరి కలయికే "మానవుడు"
అని మనిషి నమ్మడం లేదు.

జాలి అని ఒకడు, దయ అని వేరొకడు
కరుణ అని ఒకడంటే లేదు ఆదరణ అని వేరొకడు.
అభిమానం అని ఒకడు, ఆప్యాయత అని వేరొకడు
సంతోషం అని ఒకడంటే, లేదు సమాధానం అని ఇంకొకడు. కానీ,
ఈ సద్గుణాల ప్రమేయమే "మానవత్వమని మనిషి నమ్మడం లేదు...

.... ఓ మనిషీ ఎక్కడ నీ వ్యక్తిత్వం?
ఏది నీ సాధికార ఆలోచనా విధానం?

# భారతీయుడా



- ఎం. ఆనంద్ కుమార్, NEH 13

సంస్కృతి సాంప్రదాయాలకు నిలయం
ఈ దేశం
నాగరికతకే పలికింది నాంది మనదేశం
శాంతికి సందేశం మనదేశం
భిన్నత్వంలో ఏకత్వం మన సందేశం !

కులాల అడ్డుగోడలు కూలగొట్టరా
మతసామరస్యాన్ని నిలబెట్టరా
సమతా మమతలను చాటిచెప్పరా
మానవతకే మద్దతు పలుకరా !

కల్లబొల్లి కబుర్లు కట్టిబెట్టరా
లంచగొండితనం నీవు వదలిబెట్టరా
బాధ్యతల్ని గుర్తెరిగి నీవు నడుచుకోరా
కుటుంబానికి నీవంతు బాసటనీయరా?

దేశమాత ఋణం తీర్చుకో !
శాంతి సమానత్వాలు సాధించరా
భావితరానికి నేతలం మనమేరా
దేశ కీర్తిని నలుదెసల చాటుదాం కదలరా !







# కలము

- కొమ్మనబోయిన వెంకట్రావు, AET 17





విజ్ఞానానికి 'కలము' తోడయితే సకలం
జయించవచ్చును. కదిలింది 'కలము' కదనరంగమునకు
సాహసించినది 'కలము' రణరంగమున
వెలసినది 'కలము' వైద్య, వైజ్ఞాన రంగమున
విరజల్లినది 'కలము' వ్యవసాయ రంగమున
వెలుగొందినది 'కలము' సాంస్కృతిక రంగమున
విజృంభించినది 'కలము' కవితా సాహిత్య రంగమున
చెదిరింది 'కలము' మనసు టెర్రరిజము వలన

# 'కార్డు' కబుర్లు

- హాని, MBN 37

| | | |
|---|---|---|
| క్షేమ సమాచారాలకు | | పోస్టుకార్డు |
| తిండి బట్టలకు | | రేషన్ కార్డు |
| పెండ్లి పేరంటములకు | - | వెడ్డింగ్ కార్డు |
| విదేశీ ప్రయాణములకు | - | వీసా కార్డు |
| పెద్ద మనుషుల సందర్శనానికి | - | విజిటింగ్ కార్డు |
| శుభాకాంక్షలు చెప్పుటకు | - | గ్రీటింగ్ కార్డు |
| బ్యాగ్‌లో డబ్బు లేకుండా | - | ఎ.టి.యమ్ కార్డు |
| జీవితాలకు ఆశాజనకం | - | ఇంటర్వ్యూ కార్డు. |

# ఎదురీత

- ఎస్ అంతోని, AB 33



ఎందాకా ఈ ఎదురీత?
ఎప్పటిదాకా ఈ విధిరాత?

ఈ ప్రవాహం ఎందాకా? ఎక్కడదాకా?
ఏముంది ఎక్కడ చూసినా కన్నీళ్ళు
ఎటుచూసినా కడగళ్ళు
మితిమీరిన ఆక్రందనలనే సంకెళ్ళలో
నిట్టూర్పులనే నిందల సంకటాల్లో
రోదనలనే వేదన వలయాల్లో
విసిగి వేసారిన విధి నిర్వహణల్లో

ఎందాకా ఈ ఎదురీత?
ఎప్పటిదాకా ఈ విధిరాత?

అలసి సొలసిన పోరాటమనే రహదారిలో
అగమ్య గోచరమైన జీవన విధానంలో
దరిదాపుల్లేని దూరతీరాలలో
మానవ జీవన సాహసయాత్ర !

తప్పదు జీవన పోరాటం
అదే విధిరాతలో ఎదురీత.



# నేను గెలుస్తాను

- కొండపల్లి. సాయికుమార్, AET 13

అమ్మని - ప్రేమతో,
నాన్నని - గౌరవంతో,
పోకిరితనాన్ని - క్రమశిక్షణతో,
అజ్ఞానాన్ని - విజ్ఞానంతో,
గెలుస్తాను నేను గెలుస్తాను.

అన్యాయాన్ని - న్యాయంతో
అవినీతిని - నీతితో
అసత్యాన్ని - సత్యంతో
అవివేకాన్ని - వివేకంతో
గెలుస్తాను నేను గెలుస్తాను

దుర్జనుణ్ణి - సజ్జనత్వంతో
దీనులను - దయతో
దరిద్రుల్ని - ఆత్మ విశ్వాసంతో
అపకారాన్ని - ఉపకారంతో
గెలుస్తాను నేను గెలుస్తాను

చెడును - మంచితో
చీకటిని - వెలుగుతో
విషాన్ని - అమృతంతో
గెలుస్తాను నేను గెలుస్తాను.



అసూయను - అనురాగంతో
ఆగ్రహాన్ని - అనుగ్రహంతో
రాజకీయాన్ని - బుద్ధిబలంతో
రాక్షసత్వాన్ని - మానవత్వంతో
గెలుస్తాను నేను గెలుస్తాను

# పేదరికం

- కె. వెంకటేశ్వర్లు, NC 23.



కొందరికి మాత్రమే
ప్రసాదించిన గొప్ప వరం
కొద్ది మందికి మాత్రమే అది మహాభారం
ధర్మోపేతమైన జీవితానికి రాచమార్గం
కలిగినవారు పయనించలేని కఠోరమార్గం
ఆనందంతో ఆస్వాదిస్తే ఎన్నో లాభాలు
అనుక్షణం లోతుగా తిలకిస్తే ఎన్నో లోపాలు
వినయ విధేయతల కూర్పునకు దీపిక
మంచి నడవడిక అలవడుటకు ప్రతీక
సమస్త భోగాలుకు పెట్టింది పేరు
సావధాన జీవితానికి మారుపేరు
సంతసంబుతో స్వీకరిస్తే సకల సౌభాగ్యాలు
దుర్భరమని తలస్తే అన్నీ దౌర్భాగ్యాలు
చవిచూసిన అన్ని ఘడియల్లో స్వర్గం
విధి వక్రించిన కొన్ని ఘడియల్లోనే నరకం
కలిగిన వారి మనసులో అది కఠోర శాపం
లేమి ప్రసాదించే కలిమి తెలియదు పాపం !
నిజానికి కలిగిన వారే కలగని వారు
కలగని వారే కలిగినవారు. ఇది 'నిజలోకం' తీరు.



17)

# కలకాలం జీవించు

- పి. జాన్ ప్రమోద్, NGH - 6

పరమాత్మలోని అమరత్వాన్ని ఆరాధించు
అమ్మలోని అనురాగాన్ని అభిమానించు
మనిషిలోని మంచి మనసును ప్రేమించు
పువ్వులో నవ్వును పలకరించు

చదువులో సంస్కారం సంపాదించు
ప్రకృతిలో పారిజాతాన్ని పరికించు
మనోభావాలను పదిలపరచు
కర్తవ్యంలో సామర్థ్యం చూపించు

చంద్రునిలో నిర్మలత్వాన్ని ఆస్వాదించు
పసిమనసుల స్వచ్ఛతను నీలో సంధించు
జీవితాన్ని ఉన్నత విలువలతో గణించు
నిన్ను నువ్వుగా అంగీకరించు.

ప్రతి మంచి పనికి నీలో నువ్వు ఆనందించు
వసంతకాలపు లేత కొమ్మలా చిగురించు
దేవుని నీలో ఉండాలని ప్రార్థించు
ప్రజల మనసుల్లో కలకాలం జీవించు.



# వెనుదిరిగి చూడు

- బి. జగన్‌మోహన్ రావు, D 2. 01

కాలినడక నుండి - కంప్యూటర్ రంగం
వైపు ఎదిగావనుకోకు
కళ్ళు తెరిచి చూడు కనిపించే
కల్లోలాలు కో కొల్లలు
శాంతి - లాంటి పదాలను
కానరానట్లు చేసి
నీతి - న్యాయ ధర్మాలను
కాలగర్భాన కుదించేసి
కులమతాల పేరిట
ఆరని అగ్నిని సృష్టించినావా !



ఓసారి వెనుదిరిగి చూడు
నీ నీడ నిన్ను వెంటాడుతుంది.
నీ ఆత్మ నిన్ను వేధిస్తుంది.
కూడు- గుడ్డ ఇల్లు - వాకిలి లేనివారు
లేకపోలేదని నీకు గుర్తుచేస్తుంది.

రాజకీయ కుతంత్రాలకు
బడుగు వర్గాల జీవితాలు బలికావాలా?
నేటి యువశక్తి నిద్దరోతోందా...?
లేక చూసీ చూడనట్లు నటిస్తోందా?
అంటూ వెంటాడి వేధిస్తుంది మన అంతరాత్మ.
నీలో - నాలో స్ఫూర్తి రావాలి
నిదురపోతున్న సమాజాన్ని మేల్కొల్పాలి.
చేయి - చేయి కలిపి - చైతన్యం తేవాలి.
నవసమాజ నిర్మాణానికి - ప్రపంచశాంతి
సమైక్యతకు పాటుపడాలి.

సౌందర్యాన్ని ఆరాధించు, ఆస్వాదించాలనుకోవద్దు

# మధుర స్వప్నం

- సి.హెచ్. హనుమంతరావు, MBN 37.

ఆడ పిల్లలు పుట్టారని బెంగలేదు - తండ్రులకు
కట్నాల మీద ఆశలేదు - పెండ్లికొడుకులకు
అత్తల ఆరళ్ళు లేవు - కోడళ్లకు
దోపిడీలు చేయాలని లేదు - దొంగలకు
మోసాలు చేయాలని లేదు - వ్యాపారులకు
ఖజానా దోచాలని లేదు - మంత్రులకు
లంచాలు లాగాలన్న ఆరాటం లేదు - అధికారులకు
కవితలు వ్రాయాలని లేదు - నాకు
స్వర్గాన్ని మరపించే మధుర క్షణాలవి.........
బాహ్య ప్రపంచాన్ని చూచిన మనుష్యులను చూచి
నీలి మేఘాల చాటున జాబిలి చల్లగా నవ్వుతున్నది ఏమని?
ఉదయం వస్తే అంతా వట్టిదేనని
ఈ రాత్రి ఇలానే ఉండిపోతే బావుండునని.....



# నిజాలు

- కె. వెంకటేశ్వర్లు, NC 23



సృష్టికర్త లేకుండా సృష్టి లేదు
సృష్టించకుండా జీవం లేదు
జీవం లేకుండా జీవి లేదు
ఏ జీవీ లేకుండా లోకం లేదు

కష్టం లేకుండా సుఖం లేదు
సుఖం లేకుండా సంతోషం లేదు
సంతోషం లేకుండా శాంతి లేదు
శాంతి లేకుండా సౌఖ్యం లేదు

జననం లేకుండా మరణం లేదు
మరణం లేకుండా సృష్టి సమతౌల్యం లేదు
సమతౌల్యం లేకుండా సృష్టిపయనం లేదు
సృష్టి రచన లేకుండా సృష్టికర్తకు వ్యాపకం లేదు

ఆది లేకుండా అంతం లేదు
అంతం లేకుండా ఏదీ లేదు
ఏదీ లేనిదీ ఏదీకాదు
ఏదీ కానిది లేనే లేదు

శత్రువులను వదిలించుకునే ఏకైక ఉపాయం, అందర్నీ మిత్రులుగా చేసుకోవడం

# దృ(ది)ష్టి

- వి. అనంత రామయ్య చౌదరి, AC 57



పెళ్ళి కుమారుడికి
పిల్ల పరువాల మీద
కన్న తండ్రికి
కట్నం మీద
తల్లికి
లాంఛనాల మీద
అప్పా సెల్లెళ్ళకి
ఆడపడుచు కానుకల మీద
అన్న దమ్ములకి
ఏర్పాట్ల ఖర్చుల మీద
వదినమ్మలకి
పట్టు చీరల మీద
మేన మామలకి
మగ పెళ్ళివారి హోదా మీద
దగ్గర బంధువులకి
వంకలు పై వంకలు మీద
మేనత్తలకి
పెట్టు పోతల మీద
'దృష్టి దృష్టి దృష్టి'
నర దృష్టికి
నల్ల శిలైన పగుల్తుంది !
'దిష్టి' తియ్యండమ్మా
వధువు తల్లిదండ్రులకి

# స్నేహ వియోగం

- సి.హెచ్. శివ నాగేశ్వరరావు, NML 18.



హద్దులు తెలియని కడలిపై నా పయనం
అడుగడుగునా ప్రాణ సంకటం
ఏ దిశ ఎటువైపుకు చేర్చునో
ఎవరూ తెలియని లోకంలో
ఒంటరిగా సాగిపోయే జీవనంలో

గమ్యమేదో తెలియని బాటసారికి
తారపడింది ఓ దివ్యతార
తలచలేదు ఆ బాటసారి
అవుతాడని ఆప్తమిత్రుడు ఆ తారకు

కలిపింది కాలం స్నేహమనే నావలో
ఆ నవ్వుల స్వచ్ఛతకు సాటిరాదు తాజ్‌మహల్
ఆ స్నేహము తళతళలకు సరితూగదు ఏ వజ్రం
అందుకే ఆశించాను కలసి ఉండాలని

ఆ హృదయమంతా ఒక స్నేహాలయం
దక్కింది ఆలయంలో ఒక స్థానం
తలచాను ఉండిపోవాలని కలకాలం
ఇంతలోనే కాటేసింది కలికాలం

ఆత్రుత పడింది ఆ లేత హృదయం
పసిడి పారిజాత ఉద్యానవనం
మారినవి రూపురేఖలు
లేవు మునుపటి సోయగాలు

సంద్రంలో చెలరేగెను తుఫాను
మళ్ళీ మొదటకు చేరెను జీవనము
సాగిస్తున్నాను పోరాటం నిరంతరం
చేరుకొనుటకు కలల తీరం.

# జోహార్ జోహార్ జోహార్



- తుమ్మల శ్రీకుమార్, అధ్యాపకుడు, భౌతిక శాస్త్ర శాఖ

నిరంతర శిక్షణతో, అలుపెరగని పోరాటాల్లో
నరనరాల్లో వీరత్వంతో, ఉక్కు శరీరంతో
మొక్కవోని దీక్షతో ఆలివ్ గ్రీన్ దుస్తుల్లో
ఎత్తైన శిఖరాల్లో, ఎముకలు కొరికే చలిలో
కళ్ళుకాయలు కాసేలా నిరంతరం శత్రు జాడలు గమనిస్తూ
అసువులు బాసిన అన్నలారా! మీకివే మా జోహార్లు

పారాణీ ఆరని భార్య గుర్తొచ్చినా పసికందయిన బిడ్డ జ్ఞప్తికి వచ్చినా
కళ్ళన్నీ శత్రువుపైనే వందకోట్ల భారతీయుల రక్షణపైనే
ఏ తల్లి కన్న బిడ్డలో కాని భరతమాత ముద్దు బిడ్డల్లా మిగిలిపోయారు
శత్రు తూటాలకు, ఫిరంగి దాడులకు, కళ్ళు కాళ్ళు కోల్పోయినా
అన్నపానల్లేక పోయినా ఆఖరి క్షణం దాకా సరిహద్దుల సంరక్షణకై
పోరాటం చేస్తూ దేశంకోసం ప్రాణాలర్పించిన వీరులారా
మీకివే మా జోహార్లు.

ఆకర్షణీయమైన ఉద్యోగాల కొరకు, అమితమైన సంపాదనకు
భారత యువత విదేశీ మోజులో పడ్డ నేటి రోజుల్లో
జన్మభూమి ఋణం తీర్చటం కోసం మేమున్నాం తల్లీ నీ రక్షణకు
అని ముందుకు వచ్చిన యువ కిశోరాల్లారా! మీకివే మా జోహార్లు.

నిద్రలేని రాత్రుల్లో శత్రు గుండెల్లో నిదురపోయిన
అమర వీరులారా అందుకోండివే మీకు మా జోహార్లు
కులమత ప్రాంతీయ వర్గ విభేదాలు పెచ్చరిల్లుతున్న
నేటి నీచ సమాజంలో అఖండ భారతావనికై పోరాడిన
విశాల హృదయుల్లారా మీకివే మా
జోహార్లు.

సువిశాల భారత సరిహద్దును మీ దేహాల ప్రహరీతో పహారా కాసిన
వజ్ర శరీరులారా మీకివే మా జోహార్లు
రాజకీయ కక్షల్లో మత కల్లోలాల్లో, విధ్వంసకర శక్తులు
కరాళ నృత్యం చేసినప్పుడు "శాంతి కవాతుతో మేమున్నాం"
అని పూకు ధైర్యం చెప్పిన మా సోదరులారా మీకివే మా జోహార్లు

వరదల్లో, భూకంపాల్లో, పెనుతుఫానుల్లో మొక్కవోని దీక్షతో దేశ
ప్రజల భద్రతకు మీరు చేసిన త్యాగాలు అనన్య సామాన్యం
అపురూపం అద్వితీయం అందుకే అందుకోండి
అమరవీరులారా మా జోహార్లు.

సియాచిన్‌లో, కారాకూరంలో, కార్గిల్, జమ్ము సెక్టార్లలో,
రాజస్థాన్ ఎడారుల్లో, ఎత్తైన హిమాలయాల్లో, సముద్రతీరాల్లో
చొరబాటుకు యత్నించిన శత్రుమూకలను చీల్చిచెండాడి
భారత పతాక రెపరెపల కోసం ప్రాణాలర్పించిన అజేయ
సైనికులారా మీకివే మా జోహార్లు.

తూటాల తుఫాన్లో గ్రనేడ్‌ల దాడిలో ఎత్తైన కొండల్లో
అడుగు అడుగు పైకెక్కుతూ కార్గిల్ శిఖరాలు కాశ్మీర్ లోయల
నుండి దురాక్రమణ దారులను తరిమికొట్టిన కొదమ సింహాల్లారా
మీకివే మా జోహార్లు.
(కార్గిల్ యుద్ధంలో దేశ రక్షణకోసం ప్రాణాలర్పించిన అమర వీరులకు
ఈ కవిత అంకితం).

## 'మల్లి' కల

సుమన్ డి AEH 11



నా పేరు మల్లి
నేను చూశాను ఒక మల్లి
వెళ్ళాను ఆమెవెంట ముదినేపల్లి
తిరిగాను ఆమెకోసం గల్లీ గల్లీ
కొన్నాను ఒక జత చెప్పులు మళ్ళీ
తిరిగాను ప్రతి గల్లీ మళ్ళీ మళ్ళీ
నీరసంతో కూలబడ్డాను మిత్రుడి
ఇంటికి వెళ్ళి
అక్కడ చూశాను ఆమెను మళ్ళీ
వెంటనే కొన్నాను అయిదు మూరలు
మళ్ళీ
చిన్నగా వెళ్ళి ఇచ్చాను ఆమెను గిల్లి
చెంపపై కొట్టింది ఆమె తల్లి
ఎందుకంటే, అక్కడ జరుగుతోంది
బిల్లి పెళ్ళి
సిగ్గుతో చూడలేదు నేను వెనక్కి మళ్ళీ
ఏం జరుగుతుందో
అనుకుంటుండగానే
నిద్దుర లేపింది నా తల్లి.

## పరీక్ష క్రికెట్

డి. విజయ్ కుమార్ MMA - 14

పరీక్షహాల్ ఒక "పిచ్" అయితే
రాయబోయే విద్యార్థి "బ్యాట్స్‌మెన్"
పరీక్ష పేపర్ "బౌలర్" అయితే
పరీక్షలో ఇన్విజిలేటర్ "కీపర్"

హాల్‌లోని విద్యార్థులంతా "ప్లేయర్లు"
టఫ్‌గా ఉంటే "ఫాస్ట్ బౌలింగ్"
బాగా రాయగలిగితే "సిక్సర్"
కాపీ దొరికితే "క్యాచ్ అవుట్"
అనుకోకుండా ఫెయిల్ అయితే
"యల్.బి. డబ్ల్యు"

అన్నీ తప్పితే "క్లీన్‌బౌల్డ్"
అనుకోని విధంగా ప్రశ్నలు వస్తే "వైడ్ బాల్స్"
మార్కులు స్కోర్ చేస్తే "సెంచరీ"
ఓ పరీక్ష రాస్తే అవుతుంది ఓ "మ్యాచ్"



జీవితానికి ఒక ఉద్దేశం, లక్ష్యం ఉండాలి

# A to Z నిరుద్యోగి

✍ యం. గీతాంజలి, MCA I



**A** మీ తెలియని నిరుద్యోగికి

**B** డీ అంటే చేదుగాని

**C** గరెట్ అంటే ఇష్టం

**D** గ్రీ తీసుకున్న ఆ నిరుద్యోగికి

**E** ష్టమైన వానిలో ముఖ్యమైనవి

**F** ఆర్.సి.ఎస్ అయిపోవాలని

**G** టి. ఎక్స్‌ప్రెస్ ఎక్కాలని

**H** ఎమ్.టి. వాచ్ పెట్టుకోవాలని

**I** డియాలు ఎన్నో ఉన్నాయి

**J** బులో పైసా ఉంటే

**K** ఫ్టీనులో టిఫిన్ తినాలని కోరిక

**L** డి.సి పోస్టు రాకపోతే

**M** ఎల్.ఏగా నిలబడాలని కోరిక

**N** తటి వాడితోనైనా పోటీకి

**O** పికగా సిద్ధపడాలని కోరిక

**P** ల్లని పెండ్లాడి ఆఫీసరు అవ్వదామని

**Q** రియాసిటీతో శ్రమపడి

**R** థికంగా గొప్పవాడు కానందున

**S** అనిపించుకోలేక పోయాడు

**T** త్రాగటానికైనా డబ్బులు లేక

**U** ఫూల్ అని తిట్టుకుని, మనసులోనే జాలిపడి

**V** ద్యకు తగిన ఉద్యోగం కోసం

'**W** రంగల్లు' ఇంటర్వ్యూ కోసం వెడితే

**X** రేకళ్ళతో అతని స్థితిని గమనించిన ఆఫీసర్లు

**Y** రాగ్యంతో నిరుద్యోగి అయిన

**Z** చర్ల జానకిరామయ్యకు సన్యాసంలో చేరుమని

లభించింది ఉచిత సలహా....!



# గురు వందనం

డాక్టర్ వెన్నా వల్లభరావు, హిందీ శాఖాధ్యక్షుడు

కమనీయ కావ్యం రాయటం అంత కష్టం కాదు కానీ ఒక వ్యక్తి జీవన శైలిని వర్ణించటం మాత్రం కష్టమే. దానికి ఎంతో కలేజా కావాలి. అద్దంలో మనరూపం ఒకే రీతిలో ఉండవచ్చు. కానీ సమాజంలో ఒక వ్యక్తి ఒకే రూపంలో ఉండడు. ఒక వ్యక్తిని పలువురు పలు రూపాల్లో చూస్తారు. వ్యక్తి కూడా పలు రూపాల్లో దర్శన మిస్తాడు. దృష్టి కోణం మారుతుంటుంది. రూపాలు మారుతుంటాయి. కానీ నిజమైన గురువు మాత్రం శిష్యులందరికీ ఒకే రూపంలో దర్శనమిస్తాడు. తరతమ్య భేధాలకు అతీతంగా ఉండడమే నిజమైన గురువు లక్షణం.

గురుశిష్యులు ఎలా ఉండాలో కబీరు దాసు చక్కగా చెప్పాడు - "నిజమైన శిష్యుడు తన గురువుకు సర్వస్వం సమర్పిస్తాడు. కానీ నిజమైన గురువు శిష్యుణ్ణుంచి ఏమీ కోరుకోడు. ఏమీ స్వీకరించడు". అలాంటి మహనీయుడే, నా గురువు శ్రీ కొచ్చెర్ల కోట వెంకట సుబ్బారావు.

నాకు అప్పుడు 10 ఏళ్లు. ఆయనకు నిండా 20 ఏళ్లు కావు. ఆ పసితనంలోనే ఆయన తన విద్యా బోధనతో నాపై చెరగని ముద్ర వేశారు. ఆయన చరణ స్పర్శ పాదరస స్పర్శలా నన్ను మార్చివేసింది. హిందీ భాష పట్ల నాలో మక్కువ పెంచింది. భయమంటే ఏమిటో తెలియని వయస్సులో నాకు ప్రేమ మాధుర్యాన్ని పంచి ఇచ్చారు. ఆ రోజుల్లో హిందీ భాషాధ్యనమంటే దేశభక్తికి ప్రతీక. ఆ తరం వ్యక్తుల్లో ఆయన కడపటి వారని చెప్పవచ్చు.

ఆయన బోధనా విధానమే భిన్నంగా ఉంటుంది. ఆయన కథ చెబుతుంటే ఓ పేదరాశి పెద్దమ్మ పంచభక్ష్యపరమాన్నాలు ఒడ్డిస్తూ కథ చెబుతున్నట్టు ఉంటుంది. వెన్నెల రాత్రుల్లో ఆరుబయట పడుకొని నక్షత్రాల వంక చూస్తూ 'ఊ' కొడుతున్నట్టు ఆహ్లాదకరంగా ఉంటుంది. ఆయన కవితా గానం చేస్తుంటే భూత, భవిష్యత్ వర్తమానాలు మర్చి పోయి కావ్య మాధుర్యంలో మమేకం అవుతాం. కొందరు పాఠం చెబుతుంటే, నవరసాలు స్ఫురించవు. దశమ రసమైన 'నీరసం' ఆవహిస్తుంది. కానీ ఆయన గద్యం లాంటి నిస్సార విషయాన్ని కూడా రస స్ఫోరికంగా ముందుంచుతారు. అందుకే ఆయన శిష్యులు బోధనరంగంలో ఇప్పుడు అందలం ఎక్కారు. అయినా ఎవరూ గురువును మర్చిపోలేదు. ఎంతోమంది స్నాతకోత్తర పరీక్షలకు తరిఫీదు పొందటమే కాక, డాక్టరేట్ పట్టాలతో సన్మానింపబడ్డారు. హిందీ భాషాసేవలో నిమగ్నులయ్యారు. 'శిష్యాదిచ్ఛేత్ పరాజయం' అనే స్ఫూర్తిని మనసారా అంగీకరిస్తారు సుబ్బారావుగారు.

ఆయన స్వయంగా రచయిత. అసంఖ్యాకమైన కథలు, అనువాదాలు, రేడియో ప్రసంగాలు చేసారు. తెలుగు కథా సాహిత్యంలో ఆయనకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఆయన కామెడీ కథలకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆయన నవలలు వారపత్రికలో సీరియల్‌గా ప్రచురింపబడ్డాయి. ఎన్నో కథలు పురస్కారాలు అందుకున్నాయి. ఆయన సాహితీ స్రవంతి అడవిలో పుట్టిన ఏరులా ప్రవహించి ఎందుకో అకస్మాత్తుగా కను మరుగయి

కోపాన్ని ప్రేమిస్తే వివేకం విడాకులిస్తుంది

పోయింది. ఆఫీసులో 'రైటర్' ప్రతిరోజూ ఏదో రాస్తూనే ఉంటాడు. సాహితీ 'రైటర్' రాయాలనుకుంటేనే రాస్తాడు.

పుస్తకాలకు పదును పెట్టటం కంటే మస్తకాలకు మసాజ్ చేయటం ఆయనకు యిష్టమైన వృత్తి. అది ఆయన ప్రవృత్తి. అందుకే ఈనాడు శ్రీ యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్ లాంటి విలక్షణ మైన శిష్యులు కూడా ఆయనకు శిరసు వంచి పాదాభివందనం చేస్తారు.

ఆయన సమయ స్ఫూర్తికి పెట్టింది పేరు. ఎంతటి క్లిష్టమైన విషయానైనా యిట్టే విడమర్చి చెప్పి నేర్పుతో ఒప్పిస్తారు. హాస్య మిశ్రితమైన ఆయన వివరణ అందరినీ ఆకట్టుకుంటుంది. ఆయన లేని మా 'గెట్ టు గదర్' పార్టీ నీరసంగా, నిస్సత్తువుగా ఉంటుంది. మనిషి వయస్సుకు గేటురాయి అతని మాటే. అనంత కాలానికి వయస్సేమిటి ? ఉత్సాహానికి వార్ధక్యం ఏమిటి? ఆయన ఎప్పుడూ నిత్య యౌవనుడే. మళ్లీ వసంతం వస్తుంది. ఆయన నవ్వుతుంటే నవ్వుతూనే ఉంటాడు. కలంపట్టి రచనలు కొనసాగిస్తాడు. పదవీ విరమణ కాలేజీకే పరిమితం. ఆయన సేవా స్వభావానికి కాదు. ఆయన పాదాలు ముందు ఈ అక్షర సుమాలను సాదరంగా సమర్పించుకుంటూ ఆయన ఆశీస్సులకై కైమోడ్చి అర్థిస్తున్నాను. 'తథాస్తు'



# "దేశం కోసం"

- సయ్యద్. హబీబుల్లా, MMA 08

ఎందరో వీరుల, స్వాతంత్ర్య సమర యోధుల త్యాగఫలమే నేడు మనమంతా అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని అందరికి తెలుసు. మనకు స్వాతంత్ర్యం వచ్చి 50 సం॥ల పైబడింది. దేశం అన్ని రంగాలతోపాటు అవినీతిలోను ముందజవేసింది. జనాభాతోపాటు పేదరికం. యంత్రాలతో నిరుద్యోగం పెరిగాయి. జనాభా పెరుగుదలతో వనరుల కొరత కూడా పెరుగుతూనే వుంది. ఇప్పుడు పోటీ ప్రపంచం ఏర్పడింది. ప్రతి పనిలోను పోటీ. పోటీ. విజేతకే సకల సౌకర్యాలు. అందుకే మానవుడు విజయాన్ని పొందటం కోసం తన స్వార్ధాన్ని పెంచుకున్నాడు. ఎటుచూసినా స్వార్ధం. స్వార్ధం. మరి ఇంతటి స్వార్ధపరమైన లోకంలో నిస్వార్ధులెవరని తొంగిచూస్తే

చిన్ననాటి నుండి మనలా అల్లారు ముద్దుగా అమ్మనాన్నల దగ్గర పెరిగినా, తనవారిని కాదని, మనమంతా తనవారని, మనకోసమే తన ప్రాణాలు సైతం పణంగా పెట్టి నిస్వార్థంగా, యుద్ధరంగంలోకి చొచ్చుకుపోయే మన సైనికులే నిజమైన నిస్వార్ధపరులు. దేశభక్తులు.

మన స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం తన వారిని అనాధలుగా చేసి కొని వేలమంది వీరులు వెళ్ళిపోయారు. అమరులైనారు. మనం ఇప్పటికి రోజూ చూస్తేనే వుంటాం "తీవ్రవాదుల కాల్పుల్లో ఇద్దరు జవాన్లు వీర మరణం" అని. ఇలా చాలా మంది మన సరదాలకోసం షికార్లకోసమో వీరమణం పొందలేదు. మనం ఏమి చేసినా వారి ఋణం తీర్చుకోలేము. కానీ వారంతా కోరుకునేది మనమంతా ఇవ్వగలిగేది ఒక్కటే దేశాభివృద్ధి. దేశ ప్రతిష్ఠలకు పాటుపడడం మనదేశాన్ని ప్రపంచదేశాల్లోనే అత్యుత్తమ దేశంగా చూడాలి. అదే ఆశయంతో మనమంతా కృషి చేయాలి. వీరజవాన్ల ఆత్మకి శాంతి కలగాలని మనసారా ఆ దేవుని కోరుకుంటూ...

# మూడవ సహస్రాబ్దిలో నా పాత్ర



- యన్. రమేష్, DET 09

భారతవీరుడు, భావి భారత శూరుడు
భవ్య ప్రగతి చూపగ, బాటవేయు ధీరుడు"

నేడు మానవ మేధాశక్తి అన్ని రంగాలలోను అభివృద్ధి చెందినది. ప్రత్యేకంగా ఎలక్ట్రానిక్, కంప్యూటర్. శాస్త్రీయ రంగాలలో మారుచున్న సమాజముతో పాటు మనం కూడా మారాలి గదా! నేటి మానవులు గగన తలంలో, జలంతర్గాములలో విహరిస్తున్నారు. కారణం శాస్త్రీయ సాంకేతిక విజ్ఞానమే. కనుల ముందు కదలాడు మూడవ సహస్రాబ్దిలో వైజ్ఞానిక రంగంపై అగ్ర రాజ్యాలు పోటీపడుతున్నాయి. ఏ దేశమైన ముందు వున్నది అంటే అచ్చటి ప్రజలు, శాస్త్రవేత్తలు నిరంతర కృషి జరుపుతున్నారన్న మాట. "ఈ నూతన సహస్రాబ్దిలో దేశాభివృద్ధి కోసం పాటుపడతాను" అని గట్టి నిర్ణయం తీసుకోవాలి. నా లక్ష్యలను ఎల్లప్పుడు ఉన్నతంగా వుంచుతాను. సాధ్యమైనంత వరకు ఇతరులకు మార్గదర్శకంగా వుంటాను. ప్రస్తుత పరిస్థితులను బట్టి జాతీయ సమైఖ్యతకు, జాతి పురోభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాను. ఎంతోమంది మహానుభావులను, గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసికొని జీవించడానికి ప్రయత్నం ప్రతి ఒక్కరు చేయాలి. అప్పుడు జీవితానికి అర్ధము, పరమార్ధము ఉంటుంది. అప్పుడే మన భారతదేశం సస్యశ్యామలమై అందరూ సోదరభావంతో జీవించగలుగుతారు.

మంచి మిత్రుణ్ణి పొందినపుడు కలిగే ఆనందం వర్ణనాతీతం

# "ప్రేమంటే"

M. Mariyadas, M.Sc
Lecturer in Mathematics
Andhra Loyola College VIJAYAWADA

- టి. రత్తయ్య బాబు, DEH 06

ఈ అనంత సృష్టిలో తియ్యనైన పదం "ప్రేమ". సహజంగా "ప్రేమ" అనే పదం వినగానే మనకు "సలీం - అనార్కలీ", "దేవదాసు - పార్వతి", లైలా - మజ్ను"లు గుర్తుకు వస్తారు. అసలు వీరేనా ప్రేమకు ప్రతిరూపాలు. వీరిదేనా నిజమైన "ప్రేమంటే"?

ఈ లోకంలో "తల్లిదండ్రులు" మనకు కలియుగ దైవాలు. నవమాసాలు మోసి మనకు జన్మనిస్తుంది "తల్లి". జీవితాంతం కష్టపడి తన శ్రమను సంపదగా మార్చి మనలను ఒకస్థాయికి నడిపించేది "తండ్రి". వీరిద్దరు సంసారం అనే బండికి రెండు చక్రాలవలే ఉండి మన బంగారు భవిష్యత్తుకు మార్గాలు ఏర్పరుస్తారు. క్రొవ్వొతి అయితే ఏవిధంగా తనను తాను కరగించుకోని మనకు వెలుగునిస్తుందో తల్లిదండ్రులు కూడా త్యాగాన్ని, ఆప్యాయతను మనకు పంచుతున్నారు. వీరు చూపించే ఈ అనురాగాన్ని "ప్రేమ" అని అనకూడదా?

తల్లిదండ్రుల తరువాత అటువంటి "ప్రేమ"ను పంచేది మన ఉపాధ్యాయులు. తమ జ్ఞానంతో, అనుభవంతో మట్టిగా ఉన్న మనలను ఒక చక్కని రూపంగా మలచేది వారే. ప్రతి ఉపాధ్యాయుడు తమ విద్యార్థుల భవిష్యత్తు పూలబాటగా ఉండాలని ఆశిస్తాడు. మనపట్ల వారు చూపించే "ఆదరణ"ను "ప్రేమ" అని అనకూడదా?

ఒక విధంగా మనం ఎంతో అదృష్టవంతులం. ఎందుకంటే ప్రేమను, అనురాగాన్ని పంచే తల్లిదండ్రులు, మార్గంచూపే గురువులు ఉన్నందుకు. కానీ ఈ సమాజంలో ఎంతోమంది తల్లిదండ్రులు లేని "అనాధలు" మనకు ఎక్కడ చూసినా కనబడుతూ ఉంటారు. ఎప్పుడైతే అటువంటి వారిపట్ల మనం శ్రద్ధ వహిస్తామో అప్పుడు "ప్రేమ" అనే పదానికి నిజమైన సార్ధకత లభిస్తుంది. శ్రద్ధ వహించడం అంటే ప్రతివ్యక్తి ఒక పాపనో, బాబునో తెచ్చి పెంచుకోమని కాదు. వారిని కూడా మనం సమాజంలో వ్యక్తులుగా భావిస్తే చాలు. అదే మనం వారికి పంచియివ్వగలిగిన "ప్రేమ" ఆవిధంగా మననుండి వారు పొందే "ప్రేమ"కు ఎవరు వెలకట్టలేరు.

"ప్రేమంటే" ఇద్దరు వ్యక్తుల కలయిక కాదు. ప్రేమంటే రెండు హృదయాలు పరస్పరం అర్థం చేసుకోవడం. అదే నిజమైన "ప్రేమంటే."



స్నేహం నీడ నిచ్చు చెట్టులాంటిది

# ఎయిడ్స్ వ్యాధికి అంతం ఎన్నడు ?



- కె. లోకేష్, NC 11

అల్లంతదూరంలో కన్పిస్తున్న పూరి గుడిసెలను దాటుకుంటూ అడుగులు సాగుతున్నాయి. రాత్రి 10 గం॥లు కావస్తుంది. సమీపంలో కనిపిస్తున్న సత్రమే వారికి గమ్యం బిగపట్టుకొన్న సంకోచంతో చివరికి అడుగులు చేరుకున్నాయి సత్రాన్ని. కొద్దిపాటి సంభాషతో, కుదిరిన ఒప్పందంతో వారి కళ్ళల్లో ఆనందం నిలిచింది. అయిదు నిమిసాల అవిరళ పోరాటం, ఆనందం వారి సొంతం. వెంటనే ఆవరించింది నిస్సత్తువ.

శ్యామ్ ఉదయాన్నే కాలేజికి తయారయ్యాడు. అతనికి క్షణ క్షణం ఆలోచనల మేఘాలు ఆవరించాయి. రాత్రి ఫ్రెండ్స్‌తో కలసి చేసిన చీకటి కార్యమంతా కదలాడింది. ఏదో తెలియని భయం, ఎందుకింత దిగులు? కొన్నాళ్ళకి రోడ్డు ప్రమాదంలో గాయపడి హాస్పిటల్‌కి చేరాడు. రక్తపరీక్ష తర్వాత డాక్టర్ చెవిలో చెప్పాడు "హెచ్.ఐ.వి. పాజిటివ్" అని. అంతే సముద్రంలో అలలెగసి పడ్డంత కల్లోలం, జీవితం అగమ్యం.

శ్యామ్‌ఖిజీ పేద కుటుంబం. అతనికి తల్లిలేదు, తండ్రే సర్వం అయి చదివించాడు. ఇంటర్ వరకూ అన్నిట్లో తానే ఫస్ట్. డిగ్రీలో ఫ్రెండ్స్‌తో కలసి సరదాలు, సిన్మాలు మొదలయ్యాయి. వారకాంతలకుసైతం అలవాటు పడ్డాడు. అతని ఆరోగ్యం క్షీణించసాగింది. ఆహారం తినడానికి కూడా అవకాశం లేకపోయింది. మాటిమాటికీ జ్వరం. అటు చదువు నాశనం అయింది. ఇటు ఆరోగ్యాన్ని పాడుచేసుకొని రాబోయే మరణాన్ని ఊహించుకుంటూ, నిత్యం చస్తూ బ్రతుకుతున్న జీవితం అతనిది.

ఈ ఎయిడ్స్ వ్యాధి సూదులు, సిరంజలు (అపరిశుభ్ర), రక్త మార్పిడి, జననాంగాల కలయిక, యోని ద్రవాల మార్పిడి, తల్లి నుండి బిడ్డకు ఇలా రకరకాలుగా వ్యాపిస్తుంది. పట్టణాలలో ఆసుపత్రికి వెళ్ళేప్రతీ పదకొండవ వ్యక్తికి ఎయిడ్స్ ఉందంటే నమ్మలేని సత్యం, దీని వ్యాప్తి ప్రతి వందమందిలో ఒక్కరికి 5 సెకన్‌లలో సోకుతున్నది. దీనికి కారణాలు.

1. వేశ్యా సంపర్కం, 2. రక్త మార్పిడి, 3. విచ్చలవిడి శృంగారం 4. కండోమ్‌లు వాడకపోవుట

ముఖ్యంగా మారుమూల పల్లెటూర్లలో ఈ వ్యాధి లక్షణాలు అంతగా తెలియవు, వ్యాధిపై అవగాహన తక్కువ. కానీ పట్టణాలలో అన్నీ తెలిసికూడా ఇతరుల జీవన విధానం గమనించరు, పట్టించుకోరు. అందువల్ల శృంగార జీవితం విచ్చలవిడితనానికి దారితీస్తుంది. ఎయిడ్స్ ఇలా ప్రబలుతూ మహమ్మారిలా విస్తరించింది. ప్రతి ఒక్కరినీ అంతమొందిస్తుంది. దీనివల్ల గుండెల్లో భయం పెరిగి మనం నిత్యం చస్తూ బ్రతుకుతుండాల్సిన పరిస్థితి దాపురిస్తుంది.

నివారణోపాయాలు : దీని నివారణకు ప్రతి ఒక్కరం నడుం కట్టాలి. ప్రసంగాలు, పత్రికలు, ప్రచార సాధనాలు ద్వారా దీని నిర్మూలనా ఉపాయాలు అందరికీ అందించాలి. మన కాలేజీలో ఏర్పాటు చేసినట్లు ఎయిడ్స్ అవగాహన (Awareness) కార్యక్రమాలు ఏర్పాటు చేసి తెల్సిన వారితో సందేహాలు తీర్చుకోవాలి. నేటి సమాజపు నేత యువత, యువకులు దీని పూర్తి విషయాలు విపులంగా తెలియచేయాలి. పర స్త్రీ వ్యామోహం విడిచిపెట్టాలి.

మనమందరం కలిసి క్రమశిక్షణతో బ్రతికితేనే దీన్ని అంతమొందించగలము. కనుక ప్రతివారు దీన్ని నైతిక బాధ్యతగా ఎంచుకొని ప్రచారం చేయాలి. అప్పుడే సమాజంలో అంధకార ఎయిడ్స్ బంధాలు తెగిపోగలవు.

# నేటి యువత పై సినిమా ప్రభావం

- సూర్యకిరణ్, NZ-08.

నేటి సమాజంలో అభివృద్ధికి తోడ్పడాల్సిన యువత, ఎక్కువ శాతం పెడత్రోవన పట్టడం చూస్తుంటే, వీరిపై ఎంతో కొంత సినిమా ప్రభావం ఉందనే చెప్పవచ్చు. ముఖ్యంగా చెప్పాలంటే సినిమాలు తీసే దర్శక, నిర్మాతలు తమ స్వలాభం కోసమే తప్ప సందేశాత్మక చిత్రాలను నిర్మించడం చాలా అరుదు.

కొన్ని చిత్రాల్లో యువతను రెచ్చకొట్టే విధంగా కథానాయకులకు అర్ధనగ్నంగా ఉండే వస్త్రాలను ధరింపచేసి అసభ్యకరమైన సన్నివేశాలను చిత్రీకరించడం వలన యువతను కామోద్రేకాలకు గురిచేస్తున్నారు. అంతేకాక అసభ్యకరమైన పదజాలాన్ని సినిమాలలో ఉపయోగించడం వీటిని చూచి యువత అదే పదజాలన్ని ఎక్కడపడితే అక్కడ ఉపయోగించడంతోపాటు అశ్లీల సినిమాలకు సంబంధించిన వాల్ పోస్టర్లను గోడలపై అతికించడం వలన స్త్రీలు వాటిని చూచి ఇబ్బందులకు గురి అవుతున్నారు.

మన దేశ సంస్కృతి కుంటుపడే విధంగా ఇతర దేశాల సంస్కృతిని వారి వస్త్రాధారణను అధికం చేసి చూపించడం దీనిని చూచి యువత మన సంస్కృతిని విడిచిపెట్టి ఇతర దేశాల వారి సంస్కృతి అలవాట్లకు తేలికగా బానిసలౌతున్నారు.

ఇదే కాక విద్యార్థుల మందు ఉపాధ్యాయులను చులకనచేసి మాట్లాడటం, హేళన చేయడం వంటి సన్నివేశాలను సినిమాలలో చిత్రీకరించడం వలన యువతకు పెద్దలన్న, ఉపాధ్యాయులన్న గౌరవం సన్నగిల్లుతోంది. ఒకప్పుడు పాత సినిమాలలో ప్రేమలు, వివాహ బాంధవ్యాలు సమిష్టి కుటుంబా విలువలు సందేశాత్మకంగా చిత్రీకరించేవారు కాని నేటి సినీ పరిశ్రమ విలువలపట్ల దిగజారుడుతనం మనకు తెలుస్తుంది. ఎందుకంటే నేటి సినిమాలలో సరియైన నాగరికత, ప్రేమలు, కుటుంబ వ్యవహారాలు, మొదలగునవి సరిగా చిత్రీకరించడం లేదు.

అనాగరికత సినిమాలను ప్రజలు, ప్రభుత్వాలు ఖండించాలి. ఇప్పుడు నేటి సినిమా రంగం ఇలా ఉందంటే దానికి కారణం ప్రభుత్వమే, అందువల్ల ప్రభుత్వంలో కొన్ని మార్పులు రావాలి. మంచి సందేశాత్మక చిత్రాలు నిర్మించే దర్శకులను, నిర్మాతలను ప్రోత్సహించి సహకరించాలి. మీడియా అనేది ఒక శక్తివంతమైన సాధనం. అలాంటి వాటిని కొన్ని మానవ విలువలతోను మంచి సందేశాలను, అదర్శాలను నింపుకొని ప్రజల ముందుకు తీసుకొని రావాలి. దీనికి ప్రజల సహకారం ప్రభుత్వ ప్రోత్సాహం కావాలి.

# అణగారిపోతున్న బాల్యం

కె. సురేష్ బాబు- NEM -11



- పసి బాలికపై అత్యాచారం....
- కుప్ప తొట్టిలో దొరికిన పసిబిడ్డ....
- పసి బాలిక శరీరాన్ని కాల్చిన యజమానురాలు....
- పాతిక రూపాయలకే పసిబిడ్డల అమ్మకం....
- తల్లిదండ్రులను పిస్టలుతో కాల్చి చంపిన బాలుడు....
- ఎయిడ్స్ కోరల్లో కరువు ప్రాంత బాలికలు....

ఇవి ప్రొద్దుట మనం నిదురలేవగానే వార్తా పత్రికలలో, టెలివిజన్లలో కనిపించే వార్తలు. ఎందరో కవులు బాల్యాన్ని ఎంతో మనోహరంగా, అద్భుతంగా వర్ణించారు. కాని నేటి సమాజంలో అవి కేవలం వర్ణనలలానే మిగిలి పోయాయి. నేడు ప్రపంచంలో ఎన్నో కోట్లమంది బాలలు అనేక కష్టాలను అనుభవిస్తున్నారు. ఓ వైపున ప్రపంచం అభివృద్ధి చెందుతున్న విజ్ఞాన సంపదతో ప్రగతి పథంలోకి దూసుకుపోతుంటే మరోవైపు పసివాడుతున్న బాల్యం అగాధాల కోరల్లోకి దిగజారిపోతుంది.

ఏ విధమైన ప్రమాదం సంభవించినా అంటే యుద్ధం జరిగినా, అల్లర్లు చెలరేగినా, ప్రకృతి భీబత్సాలు సంభవించినా ప్రాణాలు కోల్పోయేవారు, తల్లిదండ్రుల్ని కోల్పోయేవారు, వికలాంగులు అయ్యేవారు పిల్లలే. ఇలా అనాధలు అయినవారు. వికలాంగులు సమాజంలో చిన్నచూపుకు లోనవుతున్నారు. నేటి బాలలే రేపటి కార్మికులుగా మారిపోతుంది.

అభివృద్ధి చెందిన దేశాలలో తల్లిదండ్రుల ఆదరణ, ఆప్యాయత, ప్రేమ పిల్లలకు కరువవుతోంది. కేవలం ధన సంపాదన ధ్యేయం కలవారు. ఇరువురూ కష్టపడితేనే తప్ప గడవని వారు తమ పిల్లల్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. తత్ఫలితంగా చిన్న వయసులోనే హింసకు పాల్పడడం, లైంగిక స్వేచ్ఛ, మత్తు పదార్థములకు అలవాటు పడటం జరుగుతుంది. ప్రకృతిలోని ఎన్నో జీవులు తమ పిల్లల్ని కని కాపాడుతాయి. కాని ఎంతో మంది మేధావులు మాత్రం పసి పిల్లలను, నిర్లక్ష్యం చేస్తూ వారి యెడల నిరాదరణ చూపిస్తున్నారు.

అభివృద్ధి చెందుతున్న దేశాలలో బాలల పరిస్థితి మరింత ఘోరంగా ఉన్నది. ఆఫ్రికన్ దేశాలలో కరువు పిల్లలను పట్టి పీడిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా 31 దేశాల్లో 3 లక్షలు పైగా పిల్లలు సాయుధ దళాలలో పనిచేస్తున్నారు. అమెరికా విధించిన ఆంక్షల ఫలితంగా కేవలం పాల డబ్బాలు దొరక్క 10 ఏళ్ళ కాలంలో 20 లక్షల మంది బాలలు మృత్యుఒడి చేరారు.

అనాధలుగా మారిన బాలలు ప్రమాదకరమైన రసాయన కర్మాగారాలు మొదలు క్రషర్లు, సిమెంట్, తోలు బాణాసంచాతో సహా అన్ని రకాల పరిశ్రమల్లో పని చేస్తున్నారు. వీధుల్లో చెత్త కాగితాలు ఏరడం, మత్తు మందుల రవాణా, వ్యభిచారం, బూతు చిత్రాలకు సహకరించడం, దొంగతనాలు చేయడం వంటి వాటిలో వీధిబాలలు ఆరితేరుతున్నారు. ఇవేమి చేతకాని వారు అడుక్కుని జీవిస్తున్నారు.

మొత్తం ప్రపంచబాలల్లో 10 శాతం మంది వికలాంగులు. ప్రపంచ వ్యాప్తంగా జరిగిన యుద్ధాలు, ఘర్షణలకు 20 లక్షల మంది పిల్లలు బలి అయ్యారు. కోటి ఇరవై లక్షలమంది నిరాశ్రయులయ్యారు. 40 నుండి 50 లక్షల మంది పిల్లలు యుద్ధాల్లో, ఘర్షణల్లో వికలాంగులయినారు. ప్రపంచ వ్యాప్తంగా 70 లక్షలమంది బాలికలు పడుపు వృత్తిలో బతుకులీడుస్తున్నారు. వీరిలో ఎక్కువమంది వయస్సు 10 నుండి 16 ఏళ్ళలోపే. ప్రపంచ వ్యాప్తంగా 10 కోట్లమంది బాలలు తల్లిదండ్రులతో కాకుండా విడిగా దుర్భర జీవితాలు గడుపుతున్నారు.

అంతర్జాతీయ కార్మిక సంస్థ అంచనా ప్రకారం భారతదేశంలో 10 కోట్లమంది బాల కార్మికులున్నారు. భారతదేశంలో బడిముఖం చూడని బాలలు 10 కోట్ల మంది ఉన్నారు. 5 లక్షల అనాధ బాలలు వీధుల్లో జీవితాలు గడుపుతున్నారు.

బడిలో తమతోటి పిల్లలతో ఆనందంగా గడవాల్సిన బాల్యం చెత్త కుప్పలలో, బస్‌స్టేషనల్లలో, నాలుగు రోడ్ల కూడళ్ళలో బిక్కచచ్చి పోతుంది. మన ప్రభుత్వాలు ఎన్నో పథకాలను ప్రవేశపెడు తున్నప్పటికి అవి ఒక బాలుడిని సైతం బ్రతికించలేకున్నాయి. హైటెక్కు హంగులతో, కంప్యూటరీకరణ అంటూ ఎగబడుతున్న మన నాయకులు వాటి మీద ఉన్న శ్రద్ధలో కొంచెం అయినా బాల కార్మికులపై, అనాధ బాలురపై చూపితే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుంది. నేటి బాలలే రేపటి పౌరులు అన్న నానుడి కాస్తా నేటి అనాధలే రేపటి రౌడీలుగా తయారయినది. మన దేశంలో బాలల దినోత్సవం ఒక్కనాడే నాయకులకు బాలలు గుర్తుకు వస్తారు. కాని ప్రతిదినం వారు ఏర్పాటు చేస్తున్న సభలలో ఎంతమంది బాలలు కష్టపడుతున్నారో వారు గుర్తించట్లేదు. ఇకనైనా మన పాలకులు మేల్కొంటారని, వారిని ప్రగతి పథంలోకి నడుపుతారని ఆశిద్దాం.....

# కారకులెవరు ???

- ఆర్. ప్రదీప్, NEH-16

దేశపురోగమనానికి రథసారధులైన వారు నేటి యువత. జీవితమనే పరుగుపందెంలో సంధించి వదలిన శస్త్రంలా నిరాశ - నిస్పృహల మధ్య ముందుకు దూసుకు పోవాల్సింది పోయి చావు బ్రతుకులనే త్రిశంకు స్వర్గంలోకి నెట్టివేయబడుతోంది యువత

తల్లిదండ్రుల రక్త మాంసాలతో చదివిన చదువులు బ్రతుకు మార్గం చూపలేవని, బ్రతకడం చేతకాక, తల్లిదండ్రులకు కొరివి పెట్టవలసిన వారు వారితోనే కొరివి పెట్టించుకునే, రీతుల్లో విలువైన బ్రతుకుల్ని చిదిమేసుకొంటోంది నేటి యువత. అహర్నిశలు నిద్రాహారాలు మాని చదివిన చదువులకు, చేస్తున్న ఉద్యోగాలకు సంబంధంలేని చిరుద్యోగులు అవకాశాలు లేకనో, అధిక మొత్తంలో సంపాదించాలనే ఆశతోనో పరాయి దేశాలకు తమ మేధను ధారపోసేందుకు నేటి యువత పరుగులుతీస్తోంది.

బలపం పట్టాల్సిన చేతులు బండరాళ్ళ మధ్య చితికిపోతూ ఖాళీ కడుపులతో కడగండ్లను కళ్ళల్లో దాచుకొని బండచాకిరి చేస్తున్న బాల కార్మికుల్ని రక్షించేదెవరు? ప్రొద్దున నిద్రలేచింది మొదలు పాచి ఊడ్చి, పాలు తెచ్చి, పేపరేసి, పనులన్ని చేసే బాల కార్మికులకు కారకులెవరు? రాక్షస సిద్ధాంతాలకు, ఆచార కట్టుబాట్లకు, తనను కన్నది ఆడదని



మరిచే మగవారి అహంకారం వల్ల నిరంతరం బలైపోతూ ఆత్మహత్యలు చేసుకొనే స్త్రీ వనితలకు కారకులెవరు?

బలహీన బడుగు జీవుల ఆర్తనాదాలు పట్టించుకోకుండా తమ విలాసాలకు - మాటల ప్రలోభాల్లో పడి, పార్టీల కోసం లేక తన ఉనికి కోసం సమాజాన్ని అల్లకల్లోలం చేస్తోన్న రాజకీయ నాయకులకు కారకులెవరు?

విజయ సాధనకు సవ్యసాచులై పోరాడవలసిన యువకిశోరాలకు నిరాశ నిస్పృహలు కాలపాశాలై చుట్టుముట్టు తున్నాయంటే కారకులెవరు?

# అమ్మాయిలూ ! జాగ్రత్త



- స్టాలిన్, యస్., AGH 16

తల్లిదండ్రులు ఎంతో ఆశతో, ఆనందముతో, రెక్కలు ముక్కలై కష్టాలను కన్నీరుగా మార్చుకొని, త్యాగాలు తెగించి చదివిస్తుంటే ! చిత్ర విచిత్రమైన చూపులతో, వంకర నడకలతో అబ్బాయిల మనస్సుల్లో మార్పులు ఆశలు కలుగజేస్తున్నారు. ఎందుకు, మాకెందుకు? అబ్బాయిలను నవ్విస్తూ, కవ్విస్తూ ఊరిస్తూ కంటిచూపులతో, కనుసైగలతో ఆశరేపుతున్నారు అబ్బాయిల మనస్సుల్లో. అందరిలో అందంగా, ప్రపంచసుందరిగా ఫీలై ప్రారంభం అవుతుంది అర్థంలేని అమ్మాయిల ప్రేమా! ఆ! అనందంలో అలవాట్ల పొరపాట్లుగా, అర్థరాత్రి ఆట్లగా, జంటషికార్లుగా పైకి హీరోలుగా మార్కుల్లో జీరోలుగా ఉంటారు. ఇట్లా కనిపిస్తున్నా అమ్మాయిలపై అల్లుతారు అబ్బాయిలు అలా! అలా! నీ పైనే నా వలపు. వస్తుంది రోజు తలపు అందుకే నాతో కలుపు. నీకిదే నా పిలుపు. అంటూ - కబుర్లంటారు, కాస్త ఖాళీ ఉంటే రా! అంటారు. నువ్వు ఉంటే చాలంటారు, ఇంకెవరు లేరంటారు, ఆపై ముద్దుఅంటారు, తరువాత వద్దంటారు, అనుభవించిన తరువాత నీ దారి నీ దంటారు, నా దారి కాదంటారు. కాలేజీ, ఓ ఇల్లుగా ! ఆ ఇల్లు మన తల్లిగా ! ఉంటూ, అవసరమైన పనులు తప్ప అర్థంలేని అడ్డుదారులకు పోయారో ! అనుభవించవలసింది ఉంటుంది. కాలేజీ లైఫ్ మళ్ళీ తిరిగిరాదు. ఎంజాయ్ చేయండి. విజ్ఞానం పెంచండి, మైండ్‌ల్లో ఉంచండి. మార్గాన్నీ వెదకండి. అభిమానం పెంచుకున్న అమ్మా ! నాన్నలకు ఆధారంకండి - పేరు ప్రతిష్టలు తీసుకురండి!



కోరికలకు పగ్గాలు వేయకపోతే కష్టాలలో పడతావు

# ప్రాచీనాంధ్ర కవయిత్రుల కావ్యావతారికలు



డాక్టర్ గుమ్మా సాంబశివరావు M A . Ph,D

(ఫిబ్రవరి 2003 సం॥ 26-28 తేదీల్లో బెనారస్ హిందూ విశ్వవిద్యాలయ తెలుగు విభాగంలో జరిగిన జాతీయస్థాయి సెమినార్‌లో సమర్పించిన ప్రసంగపాఠానికి సంక్షిప్తరూపం ఈ వ్యాసం)

విశ్వ సాహిత్యంలో కవయిత్రుల సంఖ్య చాలా తక్కువ. వేద కాలంలో గార్గి, మైత్రేయి మొదలైన కవయిత్రులున్నారని తెలుస్తున్నది. లౌకిక సంస్కృత సాహిత్యంలో గంగాదేవి, రామభద్రాంబ, మధురవాణి మొదలైన ఆంధ్ర స్త్రీలు కవిత్వం రచించినట్లు కన్పిస్తున్నా తెలుగులో తాళ్లపాక తిమ్మక్క, మొల్ల, మోహనాంగి, రంగాజమ్మ, ముద్దుపళని, తరిగొండ వెంగమాంబ మొదలైనవారు ప్రాచీనకాలంలో కావ్యరచన గావించినట్లు స్పష్టమవుతున్నది.

ప్రాచీనాంధ్ర కవయిత్రులు అన్నప్పుడు ప్రాచీన కాలంలో ఆంధ్రదేశంలో ఉన్న కవయిత్రులు అనే అర్థం వస్తుంది. అంటే ఆంధ్రదేశంలో ఉండి సంస్కృతంలో రచనలు చేసిన గంగాదేవి, రామభద్రాంబ మొదలైన వారిని కూడా ప్రాచీనాంధ్ర కవయిత్రులుగా పరిగణించాలి, కాని ప్రస్తుత పరిశీలనకు ప్రాచీన కాలంలో ఆంధ్రభాషలో రచనలు చేసిన కవయిత్రుల కావ్య అవతారికల్ని మాత్రమే తీసుకోవటం జరిగింది.

**అవతారికల ప్రాముఖ్యం** : కావ్య అవతారికలు సంస్కృత నాటకాలలోని నాందీ ప్రస్తావనల లాంటివని స్థూలంగా చెప్పవచ్చు. అవతారికల ద్వారా కృతికర్త, కృతిభర్తలకు సంబంధించిన అంశాలు. కావ్యరచనోద్దేశం, దైవస్తుతి, ఇష్టదేవతాస్తుతి, గురుస్తుతి, సుకవిస్తుతి, కుకవినింద, పూర్వకవిస్తుతి, కావ్యరచనా ప్రేరకులు, షష్ఠ్యంతాలు మొదలైనవి దర్శనమిస్తాయి. అవతారికలు కావాలకు పీఠకుల లేదా భూమికలు అని చెప్పవచ్చు. షష్ఠ్యంతాలు అంటే షష్ఠీ విభక్తిలో సాగే పద్యాలు.

**తాళ్లపాక తిమ్మక్క** : తెలుగులో మొట్ట మొదటి కవయిత్రిగా ప్రసిద్ధి పొందిన తిమ్మక్క పదకవితా పితామహుడైన తాళ్లపాక అన్నమాచార్యుని భార్య ఈమె సుభద్రా కల్యాణము రచించింది. అయితే ఇది ద్విపదచ్ఛందంలో సాగటం వల్ల దీన్ని 'పాటగా' పేర్కొన్నది. దీనికి అవతారిక లేక పోయినా ఈ రచన 'శ్రీకారం' తో ప్రారంభమైంది. ముగింపులో ఫలశ్రుతి ఉన్నది. ఈ పాటను పాడినా, విన్నా కలిగే శుభ ఫలితాలను తిమ్మక్క ముగించే సందర్భంలో చెప్పింది.

**ఆతుకూరి మొల్ల** :- తెలుగులో రామాయణాన్ని రచించిన కవయిత్రుల్లో మొట్టమొదటిది మొల్ల. 16వ శతాబ్దానికి చెందిన ఈమె రామాయణాన్ని ప్రారంభిస్తూ "శ్రీమహిమాభిరాముడు... ప్రోచుభక్తతతి రంజిలునట్లుగ నెల్ల కాలమున్' ' అని రచించింది. తర్వాత శివుడు, కృష్ణుడు, వినాయకుడు, లక్ష్మి, పార్వతి, సరస్వతీ దేవి మొదలైన వారిని స్తుతించింది. సంస్కృత ఆంధ్ర కవుల్ని స్మరించింది. తన తండ్రి శివభక్తుడని, పేరు 'కేసయ' అని పేర్కొన్నది. తర్వాత కావ్యనిర్మాణ పద్ధతులు తనకు తెలియ వంటూనే "నెఱి గవిత్వంబు, జెప్ప నేర్చు కొంటి" నన్నది.

"తేనెసోక నోరు తీయన యగురీతి - తోడనర్థ మెల్ల తోచకుండ

గూఢ శబ్దములను గూర్చిన కావ్యమ్ము మూగ చెవిటి వారి ముచ్చటగును" అని కవితా నిర్మాణ పద్ధతిని గూర్చి తెలిపి కావ్య రచనను చేసేటప్పుడు జాగ్రత్త వహించాలని పరోక్షంగా ప్రబోధం చేసింది.

**మోహనాంగి** : సాహితీ సమరాంగణ సార్వభౌముడైన శ్రీ కృష్ణ దేవరాయల కుమార్తె మోహనాహి. ఈమె చాలాకాలం సాహితీ లోకానికి పరిచయం కాలేదు. శ్రీ సెట్టి లక్ష్మీనరసింహంగారు 1929లో ఈమెను గూర్చి తెలియ జేశారు. ఈమె రచించిన 'మారీచి పరిణయం' అసంపూర్తిగా లభించింది. దీన్ని 1973లో డా॥ కావుటూరు వెంకట రామచంద్ర రావుగారు ప్రకటించారు. ఈమె 'అవతారిక' ను బట్టి అనేక చారిత్రక విశేషాలు వెల్లడి అయ్యాయి. శ్రీ కృష్ణ దేవరాయల జన్మజరిగిన తేదిని గూర్చి, ఆయన తల్లి నాగాంబను గూర్చి పలు విషయాలు వెల్లడి అయ్యాయి. శ్రీ కృష్ణ దేవరాయలు తన భార్య పేరు తిరుమలదేవి, కుమార్తె పేరు తిరుమల దేవి కావటంతో కుమార్తెను 'మోహనాంగి' అని పిలిచాడని కవయిత్రి.

"తిర్మల దేవికే పాడమితిన్ ముమ తిర్మ లాంబయున్

చర్మిలి పేరునాకిడియున్నట్టు గదా పిలువంగ రామి, నన్

గుర్మిని 'మోహనాంగి' యను క్రొత్త సమాఖ్యను బిల్చు తండ్రికిన్

స్వయంకృషితో పైకి వచ్చినవారి దగ్గర అదృష్టం గురించి మాట్లాడరాదు

జన్మము గోపి యిచ్చినను జాలదుగాదె ఋణంబు దీర్పగన్" అని రచించింది.

శ్రీ కృష్ణ దేవరాయల ఆస్థానంలో పెద్దన, తిమ్మన, పాండురంగకవి, ధూర్జటి, మాదయగారి మల్లన మొదలైన అష్టదిగ్గజ కవులున్నారి తెలిపింది. మోహనాంగి రచనా రీతిని మెచ్చుకొంటూ రాయలు.

"చదువుల సరస్వతివి; మృదు కవితా శైలి స్త్రీలకేయనేలా తుదకుంగొమ్ములు తిరిగిన మదవత్కవి పుంగవులకు మహిని గలుగనే' ' అని పలికినట్లు రచించింది.

మోహనాంగి తాను రచిస్తున్న కావ్యాన్ని రాయలకు అంకితమిస్తానన్నది. అప్పుడు "నగలిచ్చెద నాణెములెచ్చుగనిచ్చెద, గోరినట్టి సొమ్మిచ్చెదనీ సొగసుంగృతి కన్యకగని, నడుచున్ నామెగము చూచి నాయ పలికెన్' ' అని తెలిపింది. మారిచీ పరిణయం అవతారికద్వారా అనేక విశేషాలు వెల్లడి అయ్యాయి.

రామభద్రాంబ: తంజాపుర పరిపాలకుడు, బహుగ్రంథకర్త, కవిపండిత పోషకుడు అయిన రఘునాథనాయకుని ఆస్థాన కవయిత్రి రామభద్రాంబ, ఈమె "రఘునాథాభ్యుదమము" కావ్యాన్ని సంస్కృతంలో రచించింది. ఈమె తెలుగులో పూరించిన సమస్య ఒకటి.

"ఏలినరి రాజులు; భూరమణులు నిన్ను జాల బొగడుదురు భూళీ స్వారాజనీ రేరాజని; రారాజని యచ్యుతేంద్ర రఘునాథ నృపా!" అనేది ప్రచారంలో ఉన్నది ఈమె తెలుగు కావ్యాలు ఏవీ లభించలేదు.

**రంగాజమ్మ:** విజయరాఘవుని ఆస్థాన కవయిత్రి రంగాజమ్మ. కనకాభిషేకాన్ని పొందిన మొట్టమొదటి కవయిత్రిగా ఈమె ప్రసిద్ధి పొందింది. ఈమెమన్నారు దాసవిలాసము (పదకావ్యం) ఉషా పరిణయము (పదకావ్యం) మన్నారు దాసవిలాసము (యక్షగానం) రచించింది మన్నారు. దాసవిలాసము పద్య కావ్యంలో సుకవిస్తుతి, కుకవినింద, కావ్యరచనా ప్రేరకుడు, కథానాయకుని వంశ వర్ణన, మొదలైనవి. అవతారికలో తెల్పింది. షష్ఠ్యంతాలను ప్రథమ శ్వాసం చివర రచించింది. ఉషా పరిణయంలో ఇష్ట దేవతాస్తుతి, సుకవిస్తుతి, కుకవినింద గావించి కృతిభర్తమైన విజయ రాఘువ నాయకుని "శ్రీ రాజ గోపాల సేవా మహిమ చేతనేరాజు ధరనెల్లచుండు" - అనే రీతిలో ప్రశంసించింది.అవతారిక చివర కనకతులా పురుషులు వినుత మహాదాన కవిత విద్యత్తతికిన్ ఘనశబ్దార్థ నిగుంభన; జనితబుధ్యాంద సకలసన్నుత కృతికిన్" అనే షష్ఠ్యంతాల్ని రచించింది. మన్నారు దాస విలాసము యక్షగానంలో రాజగోపాలస్తుతి, దశావతార వర్ణన ప్రారంభంలో చేసింది.

**ముద్దుపళని :** 18వ శ॥ ప్రతాపసింహుడు తంజావూరు పాలకుడు, ఈయన ఆస్థాన కవయిత్రి ముద్దుపళని. ఆమె రాధికాసాంత్వనం రచించింది. ఇది మితిమీరిన శృంగార రచనగా ప్రసిద్ధి పొందింది. ఈ అవతారికలో కలలో కనిపించి శ్రీ కృష్ణుడు కావ్యాన్ని వ్రాయమని ఆదేశించినట్లు చెప్పింది. శ్రీ కృష్ణ స్తుతితోనే కావ్యాన్ని ప్రారంభించింది. సంస్కృతాంధ్ర కవులకు వందనం చేసింది. కావ్యనిర్మాణ హేతువును, చెలువుగ బూర్వ సత్కవులు చేసిన కబ్బము లెన్నోయుండగా

జెలిమని నీ కృతిన్ గణన సేతురె సత్కవులాంటిరామెనా?

భళి! కయికొందు రెట్లనిన బ్రద్మపు దేనియ నాను తుమ్మెదల్

పులిసి హసించకేయితగ పుష్పమరందము లోలిగ్రోలవే" అని రచించింది. ప్రతాప సింహుని ప్రశంచించటమే కాకుండా, తన వంశాన్ని గూర్చి కూడా వర్ణన చేసింది. అవతారిక చివర షష్ఠ్యంతాలు రచించింది.

**తరిగొండ వెంగమాంబ :** (1730 - 1817) ఈమె బాలవితంతువు, వేంకటాచలపతి భక్తురాలు. ఈమె ద్విపద భాగవతాన్ని దానిలో తన రచనల్ని గూర్చి తెలిపింది. అవతారికలో చెప్పిన అంశాన్ని బట్టి నరసింహ శతకం, నరసింహ విలాసకథ, శివ నాటకం, పారిజాతాపహరణం రమాపరిణయం, చెంచునాటకం గోపికానాటకం మొదలైన రచనలు చేసినట్లు తెలుస్తున్నది. ఈమె రచనలన్ని ఆధ్యాత్మిక సంబంధమైనవే. విష్ణుభక్తి ప్రభోధాత్మకాలే ఈమె అవతారికల్లో దేవతాస్తుతి మిక్కుటంగా ఉన్నది.

**మదినెను భద్రయ్యమ్మ :** జమీందారు కుటుంబమైన గోడేవారి యింటపుట్టి కమనీయ కవితా ఝురుల్ని ప్రవహింప జేసిన కళింగాంధ్ర కవయిత్రి సుభద్రయ్యమ్మ క్రీ.శ. 1781 - 1840 ప్రాంతానికి చెందింది. ఈమె రాఘవ శతకం, రఘురామ శతకం, శ్రీ కృష్ణ శతకం, శ్రీరామదండకం మొదలైన రచనలు చేసి భక్తి ప్రభోధాత్మమైన పద్యాలు నిర్మించింది.

ప్రాచీనకవయిత్రుల రచనలు పురుషుల రచనలకు ఏ మాత్రం తీసిపోనివని, వీరి అవతారికలవల్ల కవితా ధర్మాలు, ఇష్టదేవతాస్తుతి, కావ్యరచనోద్దేశం, కావ్యరచనా ప్రేరకుడు, సుకవిస్తుతి, కుకవినింద, మొదలైన ఎన్నో విషయాలు స్పష్టమయ్యాయని చెప్పవచ్చు.

నీకు ఇతరులు హానిచేస్తే భరించలేవు. అలాగే నీవు ఇతరులకు హాని తలపెట్టకు

# జాషువా ఖండ కావ్యాలు - పరిశీలన



- డాక్టర్ చల్లా శ్రీరామ చంద్రమూర్తి, తెలుగు శాఖ.

క్రీ.శ. 1895 లో గుంటూరు జిల్లా వినుకొండలో జాషువా జన్మించారు. లింగమాంబ వీరయ్యలు గుఱ్ఱం జాషువా తల్లిదండ్రులు. వినుకొండలోని మిషనరీ స్కూలులో తెలుగు పండితునిగ పని చేశారు. కొంతకాలం మద్రాసు ఆకాశవాణి కేంద్రం లో పనిచేశారు తెలుగు సాహిత్యంలో నున్న అనేక ప్రక్రియల్లో సమర్ధవంతంగా, కలకాలం తెలుగు ప్రజలు చదువుకోవలసిన విధంగా తేలిక పదాలతో గంభీర భావాల్ని ప్రదర్శిస్తూ రచనలు చేసిన జాషువా ప్రాతఃస్మరణీయుడు. ఆధునిక సాహిత్యంలో సంస్కరణ భావాలను పద్యం ద్వారా వెల్లడించిన అగ్రశ్రేణి కవీంద్రుడు జాషువా. సమాజాన్ని అవగాహన చేసుకోవడంలో పరిణితి చెందిన జాషువా కులమత భేదాలను ఖండిస్తూ, ఆర్థిక అసమానతలను నిరశిస్తూ, బహుప్రజల అభివృద్ధిని ఆకాంక్షిస్తూ కవితను ప్రకటించిన జాషువా మొదటి తరానికి చెందిన దళిత కవిగ కొనియాడబడుతున్నాడు. ఖండకావ్యం అనే ప్రక్రియకు జాషువా రచనలు మచ్చుతునకలు. కవికోకిల, మధుర శ్రీనాధ, నవయుగ కవి చక్రవర్తి అనేవి ఈ కవికున్న బిరుదులు - కొన్ని సందర్భాల్లో సామాజికంగా అసమానతలకు గురైనప్పటికీ కనకాభిషేకాన్ని పొందారు. ఈ కవికి గండపెండేరాన్ని తొడిగి గౌరవించి తమ కవితాభిమానాన్ని తెలుగు ప్రజలు చాటుకున్నారు. ధారాపాతమైన వేగంతో, హృదయాలకు హత్తుకొనే రీతిలో పద్యాలను రచించడంలో ఈ కవికి ప్రత్యేక స్థానమున్నది.

జాషువా రచనల్ని స్థూలంగా లఘు కావ్యాలు, కావ్య ఖండికలు, ఖండ కావ్యాలు, గద్య రచనలు, నాటకాలు, ఆత్మకథ వంటి పేర్లతో విభజించవచ్చు. ప్రస్తుత వ్యాసం ఖండకావ్య పరిశీలనకు మాత్రం పరిమితమౌతున్నది.

'ఖండ కావ్యం' పరిశీలన : ఆధునిక తెలుగు సాహిత్యంలో ఖండకావ్యం ప్రథమ గణ్యమైన ప్రక్రియ. రాశిలోనూ, వాసిలోనూ ప్రత్యేకత సంతరించుకున్న ఈ ప్రక్రియకు జాషువా నిర్మాత వంటివాడు.

ఇరవయ్యో శతాబ్దంలో తెలుగులో వికసించిన ఖండకావ్య ప్రక్రియ ప్రాచీన సంస్కృత లాక్షణికులచే ఒక కావ్య భేదంగా గుర్తించబడింది. సంస్కృతాంగ్ల సారస్వతాల అధ్యయంవల్ల ఈ ప్రక్రియ రూపుదిద్దుకునేందుకు కారణమైంది. ప్రాచీన సంస్కృత లాక్షణికులు ఛందోబద్ధమైన శ్రవ్యకావ్యాలను నిబద్ధ, అనిబద్ధాలుగా విభజించారు. ముక్తకం, యుగ్మకం, కులకం వంటి రచనలు; సంఖ్యా పరిణామాన్ని బట్టి రూపుదాల్చిన రత్నావళి, విశ్వావళి, తారావళి, శతకం, సప్తశతి వంటి లఘు రచనలు అని బద్ధాలుగా సంస్కృతాలంకారికులు పరిగణించారు. "ఖండకావ్యమనగా చిన్నకథ, కొన్ని పాత్రలు పరిమిత పద్యములుండి ఆశ్వాస విభక్తము కాని రచన కావచ్చును. లేక పద్యమో, కొన్ని పద్యములో ఉన్న రచన కావచ్చును. గురజాడ వారి దేశభక్తి గేయము రాయప్రోలు వారి తృణకంకణము ఖండకావ్య శ్రేణిలోనే చేరును. 1. అని వ్రాసిన ఆచార్య సి. నారాయణరెడ్డిగారి నిర్వచనం ఖండకావ్య స్వరూపాన్ని గుర్తించడానికి వీలవుతుంది. "ఏదో ఒక అంశాన్ని ఆధారంగా చేసుకొని కవి హృదయంలో పొంగి పొరలిన భావ పరంపరయే ప్రాధాన్యం వహించే రచనను కావ్యఖండిక అని పేర్కొనవచ్చు. ఇది ఆత్మాశ్రయ రీతికి చెందిన ఆంగ్లమందలి (Lyric) అన్న పదానికి తుల్యమైంది. ఇక ఒకటి రెండు పాత్రలతో, ఇతివృత్త ప్రాధాన్యం లేక ఆశ్వాస విభక్తం కాక రచింపబడిన దానిని ఖండకావ్యమన వచ్చు" 2 అని ఈ కవిని గూర్చి పరిశోధన చేసిన డాక్టర్ బి. భాస్కర్ చౌదరిగారు జాషువా గారి ఈ ఖండ కావ్యాన్ని కావ్య ఖండికలని, ఖండ కావ్యాలని రెండుగా విభజించారు. ప్రస్తుత వ్యాసంలో ఈ రెండు భాగాలు కలిసి ఖండ కావ్యాల కోవలోనే స్వీకరించడమైనది.

అయోమయం: ఇది భారతి జూన్ 1933 లో ప్రచురింపబడింది. కొందరు భావకవులు అవధుల్లేని స్వేచ్ఛను ఆసరాగా తీసుకుని అర్థంకాని ఊహాలోకాల్లో విహరిస్తూ చెప్పే కవిత్వాన్ని నిరసిస్తూ జాషువా చెప్పిన పద్యమే అయోమయం.

కవి సమయంబు దప్పి నుడికారపు సొంపును బాడుచేసి,
నీ వెవతుక కోసమో కుమిలి యేడ్చుచు చక్కని తెల్గుకైతే,

కాయువులు గుదించి యేమిటి కయోమయం బొనరింతు వీవు?
నీవ కవనము పాడుగాను వెడగా! యిక నేమియు రమ్ము దారికిన్

కవిత్వం సమాజ కళ్యాణానికి తోడ్పడేదిగా ఉండాలని జాషువా సూచన.

నేటికైత : మూడు పద్యాలు మాత్రమే ఉన్న ఈ ఖండికలో తెలుగు కవితారీతుల్లో పెచ్చుమీరుతున్న అవాంఛనీయ రీతుల్ని "మరమ్మత్తు' ' చేయ సంకల్పించి చెప్పిన పద్యాన్ని గమనిద్దాం.

మొత్తము మీద నాంధ్ర కవి ముఖ్యులు పెట్టిన కట్టుబాట్లలో
నుత్తమ మధ్య మాధములున్నవి. వానిని కొద్దిగా మరా
మత్తొనరింప నౌ ననెడు మాటకు నేనును సమ్మతింతు, నీ
బిత్తల తోక బీకుడు కవిత్వపు ఫక్కి ననాదరించెదన్.

సంప్రదాయ బద్ధమైన ఛందోమార్గాన్ని అనుసరించిన జాషువా అభ్యుదయ రచనల పేరుతో దిగజారుడు రచనలు చేస్తున్న కవుల్ని మరామత్తు చేయాలని సూచించాడు.

ఈ కోవలో చెప్పుకోదగ్గవే శారదాదర్శనము, కాలము, ఊరడింపు మాతృప్రేమ, రాజదర్శనము, గుణపాఠము, విజ్ఞప్తి వంటివి. "బ్రతకలేక బడిపంతులు" అన్న సామెతకు నిదర్శనం ఈ కవి జీవితం. నెలకు ఎనిమిదిన్నర రూపాయాల జీవితంతో కష్టాలను నవ్వుతూ భర్తిస్తూ జీవితాన్ని కొనసాగించిన దశలో జాషువా తీర్చి దిద్దిన అక్షరమాల చూద్దాం.

"ఇద్దరు సుతులుంగూరిమి; ముద్దియ మేరాంబతోడ ముట్టెడి జీతం
బద్దెకుముద్దకు చాకలి; పద్దుకు సరిపోక పెక్కుపాట్లు బడితిన్."

'నేను' అనే ఖండికలో జాషువా వ్రాసినవి రెండు పద్యాలు. ఆయన బాహ్య అంతః సౌందర్యాల్ని వ్యక్తపరుస్తాయి. కవి వ్యక్తిత్వాన్ని అద్దంపట్టి చూపేందుకు తార్కాణాలు ఈ కోవలో దేశభక్తిని ప్రబోధించేవి కూడా చోటు చేసుకున్నాయి. హిందూరమ, స్వేచ్ఛా దినము, తస్మాత్ జాగ్రత్త, రక్త తిలకం, సింహనాదము వంటి వాటివి దేశాభిమానాన్ని ప్రజల్లో రగిలించాయి. 1928లో భారతి సాహిత్య మాస పత్రికలో ముద్రితమైన "ఆంధ్రుడను" అనే ఖండిక జాషువాలోని ఆంధ్రాభిమానాన్ని గుర్తుచేస్తుంది. పాఠకుల నవనాడుల్లోనూ జాతీయతా భావాలు పాదుకొల్పే రీతిలో సాగిన ఈ పద్యాలు 5 మాత్రమే.

సీ. బహు దేశములను చేర్వడసి మీసము దీటు
భరత ఖండంబు నా పాఠశాల
స్తనయుగంబున గాన సాహిత్యములు గల్గు
భాషావధూటి నా పంతులమ్మ
సాందీపని సమక్షమందు విద్యగడించు
వనమాలి నా సహ పాఠకుండు
భక్తి వైరాగ్య భావముల తావలమైన
భాగవతంబు నా బాల శిక్ష
గంటము ధరించి మోహనాక్షరము లెనయ
ప్రతి ఫలించెడు నా మహోన్నత విభూతి
వ్రాసికొందును దశ దిశా ఫలక పంక్తి
గడన కెక్కిన యాంధ్ర పుత్రుడను నేను.

"…. గగన మండలి మార్మోయ కంఠమెత్తి …. "నుదువు దప్పని యాంధ్ర పుత్రుడను నేను" అని రచించిన జాషువా వాక్కు సత్యదూరం కాబోదు. "నా వాణి శాశ్వత కీర్తిని నాకు సమకూర్పగలదు" అన్న జాషువా ఆత్మ విశ్వాసానికి ఈ కవితా ఖండిక నిదర్శనం. తెలుగుతల్లి, ఆంధ్రభోజుడు, గుంటూరు సీమ, యుగంధర మంత్రి, తెలుగు గడ్డ మొదలైన కవితలు జాషువాలోని చారిత్రక విషయాల అవగాహనతోపాటు సామాజిక స్పృహ గుర్తించవీలవుతున్నది. ఈ కవిలోని కాల్పనిక కవితాధోరణికి "తెలుగు వెలుగు" అనే కవితను చెప్పుకోవచ్చు. ఇరవయ్యో శతాబ్దంలో సాగిన దేశాభిమానము, ఆంధ్రాభిమానము రెండూ ఈ కవి రచనల్లో కనిపిస్తాయి.

జాషువా కవితా ఖండికల్లో బుద్ధుడు, క్రీస్తు, రంగా, నాగార్జునుడు, రాష్ట్రపతి వంటి మహనీయులు స్తుతించబడ్డారు. జాతిని జాగృతం చేసే మహానుభావులు ఈ వరుసలో చోటు చేసుకున్నారు. వేమన యోగీంద్రుడు, శబ్ద శాసనుడు, తబిసివస్తాదు భట్టుమూర్తి, వీరేశలింగ కవి, తిక్కయజ్వ మొలగు కవుల్ని జాషువా పద్యరూపాల్లో సేవించారు. వీరులు, కళాకారులు, జీవనదులు ఈ కవి కీర్తనకు పాత్రమయ్యాయి. స్మృత్యాత్మకాలు సంఘ సంస్కారకాలు ఈయన చిన్న కవితల్లో కనిపిస్తాయి. వీటిల్లో ఇంటిగుట్టు చెప్పుకోదగింది. పదిపద్యాల్లో సాగిన ఈ కవిత దళితుల్లోని విభేదాల్ని దాపరికం లేకుండా బయట పెట్టారు "మేలుకొలుపు, మాత" మొదలగునవి ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసేవి కాగా చీట్లపేక, ఆవేదన సదాచారముమొదలైన కవితలు సమాజానికి సందేశాన్నిచ్చేవి. ఇంకా ప్రకృతి వర్ణనల గూర్చి వ్రాసిన కవితలే కాకుండా పర్వదిన

ప్రశంసాత్మక కవితలు జాషువా రచనల్లో జాలువారాయి. "వ్యధాభరితమైన హృదయం నుండి పొంగి పొరలిన భావవేగమే జాషువా కావ్య ఖండికలకు జీవనాడి" అని చెప్పవచ్చు. పాఠకుల హృదయాల్ని కదిలించేలా సూటిగా వాడిగ ఈ పద్యాలు రావడానికి కారణం కవితల్లో కూడా రసహృదయాన్ని చూడగలగడం కవి నైజమని చెప్పాలి. గబ్బిలమనే కావ్యాన్ని ఇక్కడ ఉదాహరణగ సూచించవచ్చు. 'శిశువు' అనే ఖండికలో పసిపిల్లవాని మనస్తత్వాన్ని అద్భుతంగ చిత్రించారు.

బొటన వ్రేల ముల్లోకముల చూచి లోలోన
నానందపడు నోరులేని యోగి
మొన్న మొన్న నిలకు మొలిచినాడు.

చంటి పిల్లవాని బోసినవ్వులు చూసి ఎంత ఆనందిస్తామో, ఈ ఖండికలోని పద్యాలను చదివినా, విన్నా అంతటి ఆనందాన్ని పొందగలం. ద్రాక్షపాక శైలిలో జాషువ ఖండికలు అలరారు తున్నాయి.

ఊయేల తొట్టి యేముపదేశ మిచ్చునో
కొసరి యొంటరిగ నూ కొట్టుకొనుచు
'నాదు పసిడికొండ నారత్న' మని తల్లి
పలుకు పలుకు వితడు నిలుపుకొనునే?

ఇటువంటి అందమైన పద్యాల్లో నేటి బాలలు, పెద్దవారికి అనుకూలంగా ఉంటారో కాదోననే సందేహం వాస్తవానికి దగ్గరే. స్వప్నకథ, అనాధ (1932) గబ్బిలము (మొ.భా. 1941) కాందిశీకుడు (1945) గబ్బిలము (రెం.భా. 1946) బాపూజీ, నేతాజీ (1948) స్వయంవరం (1950) రాష్ట్రపూజ (1953) కొత్త లోకము (1956)ముసాఫరులు (1963) నాగార్జున సాగరము (1966).

నా కథ : శాఖోపశాఖలుగా నవ్యాంధ్ర కవిత్వం విస్తరించిన కాలంలో భావ కవితా వృక్షం 1930వ ప్రాంతంలో తన విస్తృత రూపాన్ని ప్రదర్శిస్తోంది. భావకవులు తమ ఊహాలోకాల్లో తేలిపోతూ అందమైన రచనలు చేస్తున్న కాలమది. ఆ రోజుల్లోనే జాషువ క్రొత్త రీతుల్లో ఆలోచిస్తూ పేదవాని బ్రతుకుల్ని అక్షరబద్ధం చేయాలనే సదాశయంతో రచించిన స్వప్నకథ, అనాధ అనే రెండు ఖండికలు సమాజాన్ని ప్రశ్నిస్తూ సంధించిన శరాల్లాంటివి. దరిద్రులు సంఘంలో అస్పృశ్యులుగా పరిగణింపబడి, దుర్భర పరిస్థితులకు గురిచేయబడతారని స్వప్నకథలో రచయిత చెప్పే ప్రయత్నం చేశారు. "అన్నమో రామచంద్రా అని పట్టెడన్నం కోసం అలమటించే వారని, కడుపునిండిన వారు కసరికొట్టేతీరు దయనీయంగా దీనిలో చిత్రితమైంది.

అనాధ : కుండపోతగా కురుస్తున్న వర్షాన్ని తట్టుకోలేక అనాధ చంకనున్న బిడ్డ ప్రక్కనున్న ఇంటి చావడిలోనికి పోయి నిలబడింది. వానలో తడిసి వచ్చిన పెంపుడు కుక్కకు ఉపచారాలు చేస్తున్న ఆ గృహ యజమాని తన యింటి పంచనంటుకొన్న పాపానికి "మా లెత" పై మండి పడ్డాడు. ఈ సందర్భంలో జాషువ పసరంకన్నా హీనంగా పంచమ జాతి చూడబడుతోందని సమాజంలోని అసమానతల్ని వేలెత్తి చూపాడు.

గబ్బిలము : మనిషికి మనిషికి మధ్య పూడ్చలేనంతగా అగాధాన్ని సృష్టించిన వర్ణ వ్యవస్థపై జాషువ ఎక్కుపెట్టిన "కొరడా" గబ్బిలము అనే ఖండ కావ్యము.

"మంచి చెడ్డలు మనుజులందున ఎంచి చూడగ రెండె కులములు అని గురజాడ అప్పారావు గారు సమత్వాన్ని చాటుతూ గుణాన్ని అగ్రభాగాన ఉంచుతూ మానవ మస్తిష్కాల్ని కదిలించాడు. గుండెల్ని పిండివేసే సామాజిక దురాన్యాయాల్ని ప్రతిఘటించడంలో జాషువ ఎంచుకున్నది గాంధీయ మార్గాన్ని అని చెప్పిన చౌదరిగారి మాటలు అక్షర సత్యాలు.

కాళిదాసు రచించిన మేఘ సందేశాన్ని మనసులో నుంచుకొనుట నేనీ కావ్యము రచించడానికి కారణమైనదని జాషువ స్వీయ మాటల్లోనే తెలిపాడు. తన చుట్టూ నెలకొన్న హృదయ విదారమైన పరిస్థితులు జాషువను కుదిపి వేయడంతో రూపుదిద్దుకొన్న కావ్యం గబ్బిలం. సామాజికంగా అన్యాయలకు బలియై, సవర్ణ హిందువులచే వెలివేయబడ్డ పంచముని గబ్బిలానికి ప్రతీకగా గుర్తించి కావ్య రచన చేశారు. తెలుగు సాహిత్యములో ఈ కావ్యానికి ప్రత్యేక స్థానమున్నది. దీన్లో చెప్పులుకుట్టి జీవనం సాగించే కటిక పేదవాడు, అంటరాని వాడు కథానాయకుడు పక్షిజాతికి, జంతు జాతికి చెందని ప్రత్యేక ప్రాణిగా గబ్బిలం పరిగణించబడింది. అలాగే ఉన్నత వర్ణానికి, బడుగు ప్రజల వర్ణానికి చెందని పంచమ కులస్థుడు ఇందలి నాయకుడు. తమ దీన గాథల్ని పరమ శివునకు నివేదించేందుకు సందేశ సాధనంగా గబ్బిలమనే ప్రాణిని స్వీకరించడం ఎంతో సముచితమని చెప్పవచ్చు.

ముప్పు ఘటించి వీని కులమున్ గబళించి దేహమున్
బిప్పి యొనర్చు నీ భరత వీరుని పాదము కందకుండగా

జెప్పులు కుట్టి జీవనము చేయునుగాని నిరాకరింపలే
దెప్పుడు నప్పు వడ్డిది సుమీ భరతావనిక వీనిసేవకున్

అనే పద్యంలో పేదవారిని మానవతా దృక్పథంతో సాకాలని అంతర్లీనంగా కలి సమాజానికి సూచించాడు.

"...... వాడు చెమటోడ్చి ప్రపంచమునకు
భోజనము బెట్టు వానికి భుక్తిలేదు ఈ మాటల్లో శ్రామిక వర్గాన్ని దృష్టిలో ఉంచుకోవాలని రచయిత పలికారు.

వర్ణవివక్షతల్ని వేలెత్తి చూపుతూ; వాయు భక్షకుడైన నాగరాజు పంచముని గాలి సోకితేనే కసరి బుసకొడతాడని కసరి బుసకొట్టు నాతని గాలిసోక

నాల్గు పడగల హైందవ నాగరాజు అని పలకడంలో హైందవంలోని చాతుర్వర్ణ్యవ్యవస్థ సూచితమైనది. వాని తనమీద పలిమిన పంకిలమును

గడగి కరుణింపలేదయ్యె గగన గంగ దీంట్లో రచయిత

ఆకాశ గంగ కూడా ఈ పంచముని పునీతం చేయలే దన్నారు. హైందవుల పవిత్ర గంగాజలాన్నే పవిత్రతకు ప్రతీకగా రచయిత ఇక్కడ ఎంచుకున్నాడు.

వీని నుద్ధరించగ భగవంతుడే లేదు. బొమ్మలకు, విగ్రహాలకు పెళ్ళిళ్ళు చేయడానికి వందలు, వేలు ఖర్చుపెడుతున్నారేగాని, పేదవాని భిక్షా పాత్రలో మెతుకు విదల్చడానికి కూడా ఇష్టపడడం లేదంటూ రచయిత చెప్పి 33 కోట్ల మంది దేవతలున్న ఈ దేశంలో యిక పేదవాని ఆకలి తీరేదెన్నడని? సూటిగా ప్రశ్నిస్తాడు తమ జాతి పడుతున్న కడగండ్లను పూజారి లేని వేళ పరమ శివునకు నివేదించుమని గబ్బిలాన్ని కోరుతాడు. తలక్రిందులుగ వ్రేలాడే గబ్బిలాలు మునులకు ప్రతీకలంటూ, మావంటి పేదవారి బాధల్ని అర్థం చేసుకోవడానికి "ఆర్ధత అవసరం అనేపద ప్రయోగంలో కవి చూపిన ప్రత్యేకత గుర్తించవచ్చు. సమాజాన్ని సంస్కరించడానికి ఈ కవి తనకు అబ్బిన కవితా మార్గానికి 'గాంధీయ' వాదాన్ని జోడించాడు. ఆధునిక తెలుగు సాహిత్యంలో "గబ్బిలము" కావ్యానికి ప్రత్యేక స్థానమున్నది.

కాందిశీకుడు : నిరపరాధులగు మానవులను నిష్కారణముగ ఆకలి గొనుచున్న నేటి ప్రపంచ యుద్ధ భీషణ కాలమున శాంతి, అహింసల గొప్పతనాన్ని చాటి చెప్పడమే నా ఆశయంలోని 'కాందిశీకుడు కావ్య నిర్మాణోద్దేశాన్ని జాషువ తెలిపారు.

స్వయం వరము : కావ్యం పేరు స్వయం వరం, వధువు స్వరాజ్యం పెండ్లికొడుకులు ప్రజలు. మహాత్ముని సత్యాగ్రహ యజ్ఞంలో స్వరాజ్య బాల జన్మించింది. ప్రతిఫలంగా బాపూజీ బలవన్మరణాన్ని స్వీకరిస్తాడు. ఇది దీని కథ.

ఇంకా ఇలాగే కొత్తలోకము ముసాఫరులు, బాపూజీ వంటివి. బాపూజీ స్మృతి కావ్యం. బాపూజీ మరణవార్తకు కవి గుండెల్లో పెల్లుబికిన శోకోద్వేగమే బాపూజీ కావ్యం. మన దేశ స్వాతంత్ర్య ఉద్యమంతో ముడిపడిన జాతిపిత జీవితంలోని సహాయ నిరాకరణ, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం వంటి ప్రధాన భూమికల్ని తన స్మృతి ప్రవాహంలోకి తెచ్చుకుని చిత్రించిన కావ్యం బాపూజీ.

నేతాజీ అనే ఖండిక సుభాస్ చంద్రబోస్ జీవితాన్ని ఆపాదమస్తకం స్పృశించి వర్ణించిన ఖండకావ్యం. రాష్ట్ర పూజ, నాగార్జున సాగర్ వంటివి ఖండికల వరుసలో ఎన్నదగ్గవి రాష్ట్ర ప్రాదుర్భావాన్ని మొదట ఖండికలో చెప్పారు. "నేటి ఆనకట్టలే ప్రజల ప్రత్యక్ష దేవాలయాలు అన్నట్లు నాగార్జునసాగర్ ఆనకట్ట నిర్మాణంవల్ల ఒనగూడు మేలును కవితాత్మకంగా జాషువ తెలుగు సాహితీ ప్రియులకు అందించి తరించారు.

పారశీక కవియైన 'పిరదేసి' ని గూర్చిన రచన కరుణరసాత్మక కావ్యం. ముంతాజ్ మహలు కవి కల్పనా పటిమకు కళా దృష్టికి , తాత్త్విక ప్రబోధానికి తార్కాణం. జాషువ రచించిన క్రీస్తు చరిత్ర కావ్యానికి కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు వచ్చింది.

జాషువా ఖండ కావ్యాలు సాంఘిక సంక్షేమ దృష్టితో మానవ కళ్యాణ కాంక్షతో రచించబడ్డాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా కావ్యప్రక్రియల్ని చేపట్టిన నవయుగ కవి చక్రవర్తి జాషువా. విశ్వనరుడు నేను అని చెప్పుకొన్న జాషువ కులమతాల సరిహద్దుల్ని తొలగించి సర్వమానవులు సోదర భావంతో మెలగినప్పుడే సామాజిక వికాసం సాధ్యమౌతుందని ఆశించాడు.

(26-28 ఫిబ్రవరి 2003 తేదీలో కాశీహిందూవిశ్వ విద్యాలయం తెలుగు శాఖవారు నిర్వహించిన జాతీయ స్థాయి సెమినార్‌లో సమర్పించిన ప్రసంగ పాఠం)

# దేవులపల్లివారి మోహనమురళి



నారాయణమ్ సురేష్ బాబు, సంస్కృత శాఖ

" ఆకులో ఆకునై, పువ్వులో పువ్వునై, కొమ్మలో కొమ్మనై, నునులేత రెమ్మనై ఈ అడవీదాగిపోనా, ఇచటనే ఆగిపోనా" అనగానే మున్ముందు జ్ఞప్తికి వచ్చేది కృష్ణశాస్త్రి, ఆ తరువాత కృష్ణపక్షం. కృష్ణశాస్త్రి కవితా వైభవానికి "కృష్ణపక్షం" రచన ఒక దర్పణం. కృష్ణశాస్త్రి పేరు వినగానే సాహితీ ప్రియులలో ఒక వింత గొలిపే కవితా వస్తువులు గుర్తుకు వస్తాయి. మల్లెపూదే నెలసోనలు, పగడాల చిగురాకులు, మంచు ముత్యాలసిరులు, తొలిప్రొద్దు తెమ్మరతోడ పరుగెత్తే కోయిలలూ జ్ఞాపకం వచ్చి, మధురానుభూతుల్ని మిగిల్చి, మనసున మల్లెల మాలలతో నూగిస్తాయి.

కందుకూరి వారితో మొదలైన ఆధునిక కవితా చైతన్యంతో ఎన్నో పాశ్చాత్య భావాలు, ధోరణులు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలోనే అనేక సాహిత్య ప్రక్రియలలోభారతీయులు పాశ్చాత్యులను అనుసరించారు. సాహిత్య స్ఫూర్తితో పాటు, సాంఘిక చైతన్యాలను మేళవించి కవిత్వం వ్రాయడం అన్నది ఇక్కడనుంచే ప్రారంభమైంది. పాశ్చాత్యాదేశాలలో అనేక విప్లవాలవల్ల ప్రజలకు విసుగు పుట్టి, వారికి ఒకరకమైన శాంతి కలగ చేసుకోవడానికి అక్కడి తత్త్వవేత్తలు, సాహిత్యకారులు కొన్ని ఆధునిక ధోరణులను ప్రవేశపెట్టారు. వాటిలో ఒకటి "రొమాంటిక్‌తత్త్వం." కాని 20వ శతాబ్దంలో తెలుగు సాహిత్యంలో చోటుచేసుకున్న ఈ కాల్పనికోద్యమం లేక భావకవితా స్ఫూర్తి అనేది భిన్న నేపథ్యంలో అడుగిడింది. "ప్రజలవద్దకు కవిత్వం' ' అనే సాంఘిక స్ఫూర్తితో ప్రారంభమైన ఆధునిక తెలుగుసాహిత్యం గురజాడ వారి కాలంలో కాల్పనికోద్యమంలా, రాయప్రోలువారి నుండి భావకవితా తత్త్వంగా భాసించింది. సంప్రదాయ సాహిత్యానికి భరతవాక్యం పాడి, ఆధునిక భావజలాన్ని సాహిత్యంలో ప్రవేశపెడుతూ, భావకవిత్వావిర్భావం గావించారు. ఇది భావకవితా ప్రక్రియగా రూపొందింది. సాహితీ పిపాసులకు ఈ కవిత్వం దగ్గరైంది.

ఈ సాహిత్య చైతన్య ప్రవంతిలో రాయప్రోలు, నండూరి, కృష్ణశాస్త్రి, వేదుల, బసవరాజు, విశ్వనాథ, నాయని మొదలైన వారు జాజులుగా, విరజాజులుగా, మల్లెలుగా, మొల్లలుగా గుబాళించి రసికహృదయాలను వికసింప చేశారు. "అమలిన శృంగార భావానికి ప్రాధ్యాన్యత, సంయోగంకన్నా వియోగం పట్ల మక్కువ, బాహ్యస్వరూపవర్ణనల కన్నా, అంతర్నిర్మాణ స్వరూపాన్ని వర్ణించటం, ఊహా ప్రేయసిన సృష్టించుకొని విరహంలో వేగిపోవటం, ఈ విరహంలో ఆనందాన్ని చూసుకోవడం,ఆత్మాశ్రయ వృత్తికి దగ్గరగా అనుభూతులను వ్యక్తీకరించడం" మొదలైన భావాలకు హిమవన్నగ మూర్తి కృష్ణశాస్త్రి.

సాత్త్వికంగా కట్టులో, జుట్టులో, నడకలో, నడతలో, ప్రత్యేకత చూపి, చెవుల మీదుగా వ్రేలాడే గిరజాలు, నడిమి పాపట, వల్లె వాటుగా వేసిన కండువా, జానువులను దాటి "బెంగాలీ పద్ధతి లాల్చి", మిలమిల మెరిసే కళ్ళజోడు, ఎల్లప్పుడు గుప్పుగుప్పుమనే అత్తరు పరిమళాలు "మొదలైన కృష్ణశాస్త్రి వేషభాషా రీతులు. ఆనాటి సాహితీ పిపాసులను రంజింప చేసాయి.

ఈ భావకవిత్వాన్ని చాలామంది నిర్వచించారు. సమాధి స్థితిలో పయనించే భావకవి ప్రకృతికి రమణీయత్వాన్ని, శిల్పి, సౌంర్యతత్త్వాన్ని వెల్లి విరియచూస్తూ, ప్రకృతిలో ఉన్న సౌందర్యానికి ఒక ప్రతిమను కల్పిస్తాడు. ఆ ప్రతిమలను ఊహాప్రేయసిగా ఆరాధించడం భావకవులకు పరిపాటి. ఆ ఆరాధన కవిత్వరూపంలో హృదయతంత్రుల నుండి బయటకు వెళ్ళకక్కి హాయిని పొందుతాడు. "సర్వేజనాఃసుఖినోభవంతు" అన్నట్లు తమ ఆనందానుభూతులను ఇతరులకు పంచుతూ, సౌందర్యతత్త్వాన్ని కురిపిస్తారు. అయితే తను ఆరాధిస్తున్న ఊహా ప్రేయసిని ఆలంబనగా చేసుకొని శృంగారార్థ పూరితమైన కవిత్వాన్ని ప్రవహింప చేస్తూ, ప్రణయము, విరహము అనే వాటిలో కొట్టుమిట్టాడుతారు. దేశభక్తిని మదిలో తలస్తూ, స్వేచ్ఛతో కూడిన నిరంకుశ భావాలకు దగ్గరౌతాడు భావకవి. వీటినే భావకవిత్వ లక్షణాలుగా స్థూలంగా చెప్పవచ్చు.

"దేశమంటే మట్టికాదోయ్ - దేశమంటే మనుషులోయ్" అన్న గురజాడ కవిత్వంలో ఉండే మానవతావాదం కాల్పనిక కవిత్వశాఖకు

సంబంధించిందే. ఈ శాఖకు ముఖ్యలక్ష్యం సంఘసంస్కరణోద్యమమే. కాని 1925 లో వెలువడిన కృష్ణశాస్త్రిగారి "కృష్ణపక్షం" మాత్రం భావకవిత్వోద్యమంలోని భాగమే.

1897 లో పిఠాపురం దగ్గర చంద్రమపాలెంలో వన్నిలకు వారసుడుగా పుట్టిన కృష్ణశాస్త్రి చేతినుండీ జాలువారిన కావ్యమే "కృష్ణపక్షం". కృష్ణశాస్త్రి ఎన్ని రచనలు చేసినా ఈ ఒక్క కావ్యంలో జగద్విఖ్యాతిని పొందారు. "ఏవియొ అపూర్వ మధుర శక్తి స్ఫురించుగాని, అర్థముగాని భావగీతములు" అంటూ స్వప్నభావాలకు ఆలవాలమైన కృష్ణశాస్త్రి కవిత్వంలో ప్రకృతిలో తాదాత్మ్యత పొందిన కవి ప్రకృతిని మానవీరిస్తాడు. దీనివల్ల ప్రకృతికి కవికి మధ్య అభేదం ఏర్పడి ప్రకృతిలో భాగమవ్వడానికి సిద్ధమౌతాడు కవి.

"పక్షినయ్యెదను, చిన్ని ఋక్షమయ్యెదను, మధుపమయ్యెదను, చందమామనయ్యెదను,

వింత మెరుపు నయ్యెదను ........... " అంటూ కలవరిస్తాడు.

ప్రకృతిని మానవీకరించిన సౌందర్య పిపాసుడై తనకు తెలిసిన మరొక ప్రపంచానికి పయనిస్తూ, దృశ్యమైన జగత్తులోని రమణీయత్వాన్ని ఆస్వాదిస్తూ "ప్రేమించడానికి" అలవాటు పడతాడు. ఈ "ప్రేమ" ద్వారా తనలో కలుగుతున్న మానసిక పరివర్తనను బేరీజు వేసుకుంటూ,

"గుండె గొంతుకలోన కొట్టాడుతాది - కూసుండ నీదురా కూసింతసేపు"

అంటూ అంతర్మథనావస్థకు గురౌతాడు భావకవి.

"నాకు వేదాంతం, తర్కం తలకెక్కవు" అన్న కృష్ణశాస్త్రి పరమ ఆధ్యాత్మికార్థంతో, అంతఃచైతన్య దర్శనంతో చెట్లు, గుట్టలు, నదులు, సెలయేరులు, తీగలు, పూలు, కోకిలలు, తుమ్మెదలను వర్ణిస్తూ,

"సౌరభము లేల చిమ్ము పుష్పవ్రజంబు?

గాన మొనరింపక బ్రతుకుగడవ దొక్కొ!

చంద్రికల నేల వెదజల్లు చందమామ ? అంటాడు.

పుష్ప సమూనాలు ఎందుకు సువాసనలు వెదజల్లుతున్నాయి. చందమామ చల్లని, హాయిగొలిపే వెన్నెలనెందుకు విరజిమ్ముతున్నానడు! సెలయేరు ఎందుకు పారుతున్నది? గాలులెందుకు వీస్తున్నాయి? మధుమాసంలో గున్నమామిడి కొమ్మపై చిగుళ్ళ మెక్కి కోయిల ఎందుకు పాడుతున్నది!" - అంటూ అది ఎంత సహజమో, తన ప్రేమారాధన కూడా అంత సహజమని చెప్పుకుంటాడు భావకవి.

ప్రేమతత్వంలో మగ్గిపోతున్న కవి స్వేచ్ఛను కోరుకుంటాడు. "మేఘాల రెక్కల మీద తేలుతూ, మబ్బుల దోనెలలో పయనించి, ఆకాశమంతా తిరిగి మెరుపై మెరిసి, తారై మాయమౌతు వాన చినుకులై యిలకు పడిపోతానంటూ, ప్రకృతిలో తాను కూడా సర్వాంగాలుగా మారి, ప్రకృతిలో తదాత్మ్యం పొందుతానంటాడు.

"అలరు పడంతి చక్కిలిగింత వెట్టి - విరిచేడి పులకింత సరసనుబాడి.

క్రొందేని సోనల గ్రోలి సోలుటకు - పూవు పూవునకును పోవుచునుండ నవ్విపోదురుగాక నా కేటి సిగ్గు?" మాయ మయ్యెదను, నా మధురగానమున - నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు? నా యిచ్ఛమే గాక నాకేటి వెరపు?

నిరంకుశ స్వేచ్ఛను పొందాలనుకునే భావకవి, ప్రేమతత్త్వానికి దగ్గరై, ప్రణయం, విరహంనే తత్త్వాలని ప్రవచిస్తూ, వాటిలో కొట్టుమిట్టాడుతాడు. వియోగ శృంగారార్థ పూరితమై ప్రణయతత్త్వాన్ని గురించి చెప్పేటప్పుడు ముఖ్యంగా కృష్ణశాస్త్రి రచనల్లో సహజంగానే గుర్తుకు వచ్చేది. ఆయన ఊహా ప్రేయసి అయిన "ఊర్వశి". "ఊర్వశి' ' దర్శించి మధురానుభూతి పొందుతూ ఊర్వశి! ప్రేయసి" అంటూ, ఆత్మాశ్రయ ధోరణి కవిత్వాన్ని నడిపిస్తూ, మధురాను భూతుల్ని పొందాడు కృష్ణశాస్త్రి కవితలో కృష్ణవేణి పొంగులా!"శాస్త్రిగారి రచనల్లో సర్వత్రా కనబడే ఈ ఆత్మాశ్రయ ధోరణి పాఠకుల హృదయాలను కలచివేస్తుంది. ఒకనాటి భాగవతంలో శ్రీ కృష్ణ మురళీ గానంలో మధుర భక్తిరక్తిలో పదహారువేల మంది గోపికలు తమ వత్సలభక్తిని ప్రకటించగా: అపూర్వ మధుర రక్తిని అందించే ఈ కృష్ణశాస్త్రి మోహన మురళికి పరవశులుకాని వారుండరంటే స్తవమే కాదు వాస్తవము.

ద్వేషాగ్ని ద్వేషంతో జయించే ప్రయత్నం చేయకు, ప్రేమతో జయించు

# అందం

టి. అరుణ కుమార్, NC 48.

అందాన్ని నిర్వచించడం కష్టం. నిజానికి అందం అంటే తళుక్కున మెరిసే మెరుపుకాదు. అందుకే ఒక కవి "మెరిసేదంతా బంగారం కాదు" అన్నారు. అందం అంటే అందాలపోటీల్లో చెబుతున్నట్లు కొలతలు నాజూకుతనం, వయ్యారంగా నడవటం కాదు. అందాల పోటీల్లో పాల్గొని ఎన్నికైన వారు ఎంత అంద విహీనంగా కనిపిస్తారో మనకు తెలిసిన విషయమే. వారు అందంగా లేకపోయినా నడిచే నడకను బట్టి కొలతలను బట్టి, సన్నగా ఉండడం అన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఎన్నిక చేస్తారు.



అందం అంటే ఆప్యాయంగా పలకరించే మంచితనం, ముఖంపై చెరగని చిరునవ్వు. అందం అంటే పసిపిల్లవాని బోసి నవ్వు, వికసించే పువ్వు, ఎగిరేపక్షి, ఆకాశం, నక్షత్రాలు, పున్నమి చంద్రుడు, వెన్నెల.



అందం అంటే ఉదయించే సూర్యుడు, పచ్చని పల్లెటూరు, సముద్రం ఉదయాన్నే తాకి వెళ్ళిపోయే చల్లని పైరగాలి.

అందం అంటే వర్షపు హోరులో తడసి లేలేత మొక్కలతో చిగుళ్ళు వేసే పచ్చని పుడమి.

అందం అంటే మంచిమనసు నడవడిక. మనం ఎంత అందంగా ఉన్నా మంచి ప్రవర్తన, నడవడి లేకపోతే సమాజం గర్హిస్తుంది.

అందం అంటే శరీరానికి రంగులు కాదు. ఉదాహరణకు శ్రీకృష్ణుడు, శ్రీరాముడు, పరమేశ్వరుడు నల్లని వారని పురాణాలు చెబుతున్నాయి. వారిలో ఎంత అందం దాగుందో కవులు వర్ణించారు. వారు చేసిన పనుల ఆధారంగా అందంగా కనిపించారు. దీనివలన మనకు తెలిసిందేమిటంటే అందం అనేది బాహ్య సౌందర్యం కాదు. అంత స్సౌందర్యం.

# చంద్ర హాసం

- కె. హనుమంతరావు, EXTN Officer

అది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఒక కుగ్రామం. చుట్టూ పచ్చని పొలాలు, పైరు పచ్చలు, నిశ్శబ్దంగా ప్రవహిస్తున్న పిల్లకాలువల, కలకలారావాలు చేస్తున్న పక్షులు, విరబూసిన పూలు నిండిన తోటలతో భూతల స్వర్గంలా ఉంది అప్పుడే ఒక బస్సు అక్కడకు వచ్చి ఆగింది. అదే ఆఖరి బస్సు ఆ ఊరికి. ప్రయాణీకులు ఒకొక్కరిగా దిగుతున్నారు. అందులో నుండి దిగాడు చంద్రం. తన తోటి ప్రయాణికులు వడివడిగా నడచుకుంటూ వెళుతుంటూ తాను మాత్రం నిధానంగా నడుస్తూ చిన్నఆడు తాను తిరగాడిన ఈ పల్లెపరిసరాల జ్ఞాపకాలను గుర్తుకు చేసుకుంటున్నాడు.

అమ్మ ఒడిలో కేరింతలు, నాన్న చూపిన అనురాగం ఇతర ఆత్మీయులు పంచిన ప్రేమానుబంధాలు గుర్తుకు వచ్చాయి చంద్రానికి ఉరకలు వేసే బాల్యంలో మిత్రులలో హాయిగా ఆడుతూ పొలం గంట్ల వెంబడి తిరుగుతూ పారుతున్న సెలయేర్లతో పోటీపడి పరిగెడుతూ కన్నులకు ఇంపైన ప్రకృతి అందాలను చూపరులకు అందిస్తూ ఎన్నో అందాలు చిందిస్తున ఆ పల్లెను చూసేసరికి తెలియని ఆనందం కలిగింది.

తిరిగిరాని తన బాల్య మధురానుభూతుల్ని నెమరవేసుకుంటూ నడుస్తున్నాడు చంద్రం. నగరాల నాగరకతకు దూరంగా ఉంటూ పైరు పచ్చలతో కళకళలాడుతున్న ఆ పల్లెటూరు వికాసానికి మాత్రం నోచుకోలేదు. అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న మా గ్రామంలో రాత్రయితేచాలు "చీకటిని తరిమేద్దామని తమకున్న బలాన్నంతటిని వినియోగించే దీప కాంతుల్లా" త్వర త్వరగా భోజనాదులు ముగించేస్తారు. నక్షత్ర కాంతుల్లో మాత్రమే కనబడే రహదారులు, సన్నని రాళ్ళు పైని లేచి ఉండటం వల్ల చూడకుండా నడిస్తే ఎదురు దెబ్బలు తప్పని రోడ్లు మా పల్లెలో ఎక్కువే. విద్య, వైద్యం వంటి మామూలు సౌకర్యాలకు కూడా నోచుకో లేదు. ఎవరికైనా జ్వరం వస్తే కూడ ఏం చేయాలో పాలుపోని అమాయక పేదలు. అమాయకత్వానికి తోడు మూఢాచారాల్ని నమ్మడంలో ఆ పల్లెవాసులకు ఎవరూ తీసిపోరు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగ్గా వివిధ మతాల వారందరూ కలిసి కట్టుగా ఉంటారు. పరమత సహనానికి, పవిత్ర సంప్రదాయంగా విలసిల్లుతున్న ఆ పల్లె స్వర్గాన్ని మరిపిస్తుంది.



